# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 25, జనవరి 2025 | 16 పేజీలు


## బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి




16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబతున్నాం

2లో..



**స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించడమే లక్ష్యం**

**దేశంలోనే సుసంపన్నమైన రాష్ట్రం తెలంగాణ**

**కరీంనగర్ లో డంప్ యార్డ్‌ను తొలగిస్తాం**

**కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్**

కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త: దేశంలోనే సుసంపన్నమైన రాష్ట్రం తెలంగాణ అని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తెలిపారు.. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నామని అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఆయన ప్రారంభించి, అనంతరం కరీంనగర్ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు.. నా ప్రియతమ కరీంనగర్ పౌరులారా నమస్తే.. అంటూ తెలుగులో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ మొదట ప్రసంగాన్ని ప్రారంభించారు. నా చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం కల్పించినందుకు బండి సంజయ్ కు ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. ఎన్నో పోరాటాలకు.. నిత్య చైతన్యాలకు.. ఎందరో త్యాగాలకు పురిటి గడ్డ ఈ కరీంనగర్ నేల అని తెలిపారు. పవిత్రమైన గోదావరి ప్రవహించే నేల ఉన్న కరీంనగర్ అని అన్నారు.



2లో..

## పల్లెలు.. పట్టణాలను అభివృద్ధి చేసి దేశానికి చూపించాం..

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : పల్లెలు... పట్టణాలు అని తేడా లేకుండ కెసిఆర్ ఆద్వర్యంలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి చూపించామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మున్సిపల్ పాలకవర్గాల పదవి కాలం ముగియనుండడంతో జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవనంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను కెటిఆర్ ఘనంగా సన్మానించారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రజల కోసం కౌన్సిలర్లు కష్టపడి పని చేశారని కొనియాడారు. గతంలో బల్దియా అంటే ఏం పనులు కావనే భావన ప్రజల్లో ఉండేదని తెలంగాణ వచ్చినంక కెసిఆర్ నాయకత్వంలో ఒక ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. నిధులు సమకూర్చి మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడంతో ..

- 2014కు ముందు సిరిసిల్ల, వేములవాడ పరిస్థితి ఎలా ఉండేది..?
- చరిత్రలో నిలిచిపోయేలా రెండు మున్సిపాల్టీలు అభివృద్ధి చేశాం
- సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి 40 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ పక్కన పెట్టింది
- అధికారం లేకున్న ప్రజల అభిమానం పొందేలా పని చేయాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు
- సిరిసిల్ల, వేములవాడ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం

## కమలం గూటికి బీఆర్ఎస్ నేత



### ఈ సమయంలో పార్టీ మార్పు ఎందుకు...?

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉన్న కరీంనగర్ జిల్లా రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్ గా మారాయనే చెప్పుకోవచ్చు.... గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు ఓ వైపు కాంగ్రెస్ తో మరోవైపు బిజెపితో కలిసికట్టుగా జతకట్టి తిరుగుతున్నాడు..అయితే కరీంనగర్ లో శుక్రవారం జరిగిన కేంద్ర మంత్రి పర్యటనలో సైతం తన ప్లెక్సీలు ఒక పార్టీకి అనుకూలంగా దర్శనం ఇచ్చాయి...అవన్నీ చూసినట్లయితే ఆ నేత పార్టీ మారే విషయం చెప్పకనే చెప్తున్నట్లు స్పష్టం అయింది..గత కొంతకాలంగా సునీల్ రావు పార్టీ మారేందుకు సొంతగా కార్యాచరణ రూపొందించుకున్నట్లు సమాచారం..

2లో..

# దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నాం

మొదటి పేజి తరువాయి..

పవిత్రమైన ఆలయాలున్న ఆధ్యాత్మికమైన భూమి కరీంనగర్ అని తెలిపారు.గొప్ప సంస్క్రుతి, చరిత్ర కలిగిన జిల్లా ,దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ ఉమ్మడి జిల్లాలోనే ఉండటం గొప్ప విషయమన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్ ను ఎత్తేస్తామన్నారు.. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందన్నారు. విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ భూమి యొక్క ధైర్యవంతుల పుత్రుల సహకారం ప్రశంసనీయమన్నారు. కరీంనగర్ అంటేనే ధైర్యం పరాక్రమం అన్నారు. ఈ మట్టిలో ఏముందో నాకు తెలియదు కానీ సాధారణంగా ప్రజలు చాలా ఉత్సాహంగా ఉంటారన్నారు. చాలా నిర్మాణాత్మకమైన, అర్థవంతమైన ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కరీంనగర్ కు చెందిన ఎంపి బండి సంజయ్ కుమార్ ను అభినందిస్తున్నానని అన్నారు. కరీంనగర్ కు చాలా ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయని నేను విన్నాను, పవిత్రమైన గోదావరి నది ప్రవహించే నేల ఇది,ఈ భూమి సారవంతమైన పొలాలకు నిలయమన్నారు.ఆధ్యాత్మిక భూమి ఇక్కడ ఉందన్నారు. ఈ భూమి యొక్క సంస్కృతి వారసత్వం పట్ల దేశం గర్విస్తుందన్నారు.నేను హర్యానా ముఖ్యమంత్రిగా ఉన్న గత దశాబ్దంలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' బంధనంలో ముడిపడి ఉన్నామన్నారు.కురుక్షేత్రంలోని కర్మభూమి నుండి వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న పవిత్ర భూమికి రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్ లోని ఐదు డివిజన్లలో శుక్రవారం నుండి 2,660 ఇళ్లల్లో 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీటిని సరఫరా అందించడం అనేది ఒక చారిత్రాత్మకమైన విజయమన్నారు.దేశ ప్రధాని మోడీ కలలు కన్న ప్రగతి ఫలాలు ఇలా ఒక్కొక్కటి సాకారం అవుతుండడంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే పార్కును ప్రారంభించడం, యువతకు క్రీడలకు సౌకర్యాలను కల్పించేందుకు దోహదపడే స్పోర్ట్ కాంప్లెక్స్ ను ప్రారంభించడం అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే డిజిటల్ స్మార్ట్ క్లాస్ లను ప్రారంభించడం మరిచిపోలేని మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. హర్ ఘర్ నల్ సే జల్' పథకం కింద 2023 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా మూడు కోట్ల కనెక్షన్ ఇచ్చామన్నారు.

### ప్రతి ఇంటికి నీటిని అందిస్తాం:

మరో నాలుగేళ్ళల్లో దేశంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కుళాయి ద్వారా అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెరుగుతున్న జనాభా ప్రజావసరాల దృష్ట్యా నేను నీటి నాణ్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు డివిజన్లో 4,055 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించాలనే ఆశయం నెరవేరడానికి అంకురార్పణ చేయడం జరిగిందన్నారు. ప్రారంభంలో భాగంగా 2,200 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని ప్రారంభించామన్నారు. మిగతావి త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. రూ.18 కోట్ల వ్యయంతో ఇలా ప్రజలకు మేలు చేయడం సంతోషదాయకమన్నారు.దేశంలో ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కుతుందన్నారు. గతంలోనూ చండీగఢ్ లోని మణిమజ్రా 24/7 గంటలపాటు తాగునీటిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని మూడు పట్టణాల్లో ను పైలెట్ ప్రాజెక్టుగా ఇతర నీటి సరఫరాను అమలు చేయాలని ప్రయత్నాలు జరిగాయన్నారు. అందుబాటులో ఉన్న నీళ్లను సమృద్ధిగా పక్కా ప్రణాళిక ప్రకారం ఉపయోగించుకోవడం అనేది ఒక మంచి పరిణామమని అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నీటి వృధాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. దేశవ్యాప్తంగా పలు కార్పొరేషన్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు స్మార్ట్ సిటీ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చారన్నారు.చాలా చోట్ల మంచి ప్రయోజనాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కూడా స్మార్ట్ సిటీ నిధులను సమగ్రంగా వినియోగించుకుని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు.మిగతా పట్టణాలతో పోలిస్తే కరీంనగర్లో స్మార్ట్ సిటీ పనులు చాలా బాగా జరిగాయన్నారు. ప్రజలు ఆశించిన బహుళ రకాల ప్రయోజనాల ఫలితాలను అందించడమే స్మార్ట్ సిటీ ఆశయమన్నారు. అందుకే స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ నగరాలకు రూ.1,116 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు.122 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,733 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నయన్నారు. దీంతో ప్రజల భద్రతకు మరింత మేలు జరుగుతుంది. స్మార్ట్ క్లాసులో ద్వారా పేదనగరాల్లో జీవన నాణ్యతను మెరుపరిచేందుకు మోడీ కృషి విద్యార్థులకు మెరుగైన బోధన అందుతుందన్నారు.

### ప్రభుత్వ పథకాల అమలులో అగ్రగామి:

అన్నింటికన్నా ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం పట్టణాల్లో అమలు చేస్తున్న,పీఎం స్వనిధి పథకం అమలు విషయంలో కరీంనగర్ దేశంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. దాదాపు 12,000 మంది వీధి వ్యాపారుల కు కేంద్ర ప్రభుత్వం నుంచి రుణసహాయం అందుతుందన్నారు.పీఎం స్వనిధి కింద దేశవ్యాప్తంగా 67 లక్షల 90 వేల మందికి లబ్ది చేస్తే,తెలంగాణలో 4 లక్షల 25 వేల మందికి లబ్ది జరిగిందన్నారు. పీఎం ముద్ర పేరిట దేశవ్యాప్తంగా రూ.30 లక్షల కోట్ల (కొలెటరాల్ ఫ్రీ లోన్స్) రుణాలను 50 కోట్ల మంది ఖాతాల్లో జమ చేశామన్నారు. తెలంగాణలో 73 లక్షల అకౌంట్లలో రూ.73 వేల కోట్లు జమ అయ్యాయని అన్నారు.

తెలంగాణ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా,వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో 10 లక్షల కోట్లకు పైగా నిధులను తెలంగాణ అభివృద్ధి కోసం, ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసిందన్నారు.పన్నుల రూపేణా రూ.2.3 లక్షల కోట్లు, వివిధ పథకాల కింద రూ. 6.2 లక్షల కోట్లు తెలంగాణకు కేటాయించన్నారు. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద తెలంగాణకు గత పదేళ్లలో రూ.1 లక్ష కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ఈ ఆర్థిక (202425) సంవత్సరంలోనే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.21 వేల 636 కోట్లను కేటాయించేలా బడ్జెట్ అంచనాలను రూపొందించమన్నారు. దురుద్రుష్టమేందంటే కేంద్రం కేటాయించిన నిధులను సకాలంలో ఖర్చు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. యుటిలైజేషన్ సర్టిఫికేట్ (యూసీ) ను సమర్పించడంలో జాప్యం చేయడంవల్ల కేంద్రం రావాల్సిన నిధులు కూడా ఆగిపోతున్నాయన్నారు.

ఇగ ఖర్చు చేసిన తెలంగాణలో రోడ్ల నిర్మాణం కోసమే రూ.1 లక్షా 20 వేల కోట్లు, వడ్ల కొనుగోళ్ల కోసం రూ.1.10 లక్షల కోట్లు,రీజనల్ రింగ్ రోడ్డు కోసం రూ.26




వేల కోట్లు ఖర్చు చేస్తున్నమని అన్నారు. తెలంగాణలో రైల్వే లేన్, స్టేషన్ల అభివృద్ధికి గత పదేళ్లలో రూ.32 వేల 946 కోట్లను కేటాయించి రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలే మారుస్తున్నమని తెలిపారు.ఈ ఒక్క ఆర్థిక (202425) సంవత్సరంలోనే రైల్వే బడ్జెట్ లో తెలంగాణకు రూ.5 వేల 336 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల విషయానికొస్తే...

దేశవ్యాప్తంగా 52 కోట్ల 20 లక్షల మందికి 'జన్ ధన్' పేరిట బ్యాంకు ఖాతాలను ప్రారంభిస్తే.. అందులో తెలంగాణలోని 1 కోటి 20 లక్షల ఖాతాల్లోకి నేరుగా కేంద్రం వివిధ సంక్షేమ పథకాల సబ్సిడీని జమ చేస్తున్నమని చెప్పరు. అట్లాగే పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన కింద దేశవ్యాప్తంగా 20 కోట్ల మందికి జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నమని అన్నారు. తెలంగాణలో 69 లక్షల 80 వేల మంది ఈ పథకంలో కొనసాగుతున్నరన్నారు. అట్లాగే పీఎం సురక్షా బీమా యోజన కింద దేశవ్యాప్తంగా 44 కోట్ల 50 లక్షల మంది బీమా పథకంలో చేరితే, తెలంగాణలో 1 కోటి 50 లక్షల మంది కొనసాగుతున్నట్లు చెప్పారు.గరీబ్ కళ్యాణ్ యోజన కింద దేశ వ్యాప్తంగా 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందిస్తున్నమని అన్నారు. తెలంగాణలో 1 కోటి 91 లక్షల మంది లబ్ది పొందుతున్నారన్నారు. ఉచితంగా బియ్యం అందించే పథకాన్ని 2029 వరకు కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ కింద 11 కోట్ల 78 కోట్ల మరుగుదొడ్లు నిర్మించినమని చెప్పరు. తెలంగాణలో 31 లక్షల 27 వేల టాయిలెట్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించినట్లు తెలిపారు. ఉజ్వల యోజన కింద 10 కోట్ల 33 లక్షల కుటుంబాలకు ఎల్పిజి కనెక్షన్లు అందించినట్లు వివరించారు. తెలంగాణ విషయానికొస్తే 11 లక్షల 85 వేల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి ఆడపడచులకు కట్టెల పొయ్యి బాధ లేకుండా చేశమన్నారు. తెలంగాణ ఆడపడచులకు ఒక మాట చెప్పదల్చుకున్నా మోదీ పాలనకు ముందు వరకు ఆడపిల్ల పుడితే భారంగా భావించేవారు కానీ మహిళా : పురుష నిష్పత్తితో చాలా తేడా వచ్చిందన్నారు.ఫలితంగా ప్రతి వెయ్యి మంది పురుషులకు 920 మంది మహిళలే ఉన్న పరిస్థితి నెలకొందన్నారు.మోదీ వచ్చాక మహిళలకు ఎనలేని ప్రాధాన్యతనిచ్చారన్నారు.హర్యానా వేదికగా బేటీ బచావో -బేటీ పడావో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.దీంతోపాటు మాత్రు వందన యోజన, సుకన్య సమృద్ధి యోజన, మిషన్ ఇంద్రధనస్సు వరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కరీంనగర్ ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న డంప్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అందుకోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నా, నన్ను విద్యుత్ గురించి ఎవరూ అడగలేదు కానీ విద్యుత్ మంత్రిగా చెబుతున్నా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సమస్య రానీయనని తెలిపారు.ఈ విషయంలో ఏదైనా సాయం కావాలంటే చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు..

# పల్లెలు..పట్టణాలను అభివృద్ధి చేసి దేశానికి చూపించాం..



కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అనేక అవార్డులను ఇచ్చిందన్నారు. మూడు శాతం తక్కువ కంటే జనాభా ఉన్న తెలంగాణకు 30 శాతం అవార్డులు రావడమే నిదర్శమని తెలిపారు. అందరి సమిష్టి కృషితోనే అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టామని తెలిపారు. 2014 కంటే ముందు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల పరిస్థితి ఎలా ఉందో..ఆ తరువాత 2023 వరకు ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. తమ పరిపాలనలో తాము సంకుచిత రాజకీయాలు చేయలేదని పెర్కొన్నారు. అవకాశాలు చాల తక్కువ మందికి వస్తాయని వచ్చిపుడు ప్రజల కోసం ఏం చేశామన్నది ముఖ్యమని చెప్పారు. ఒక 20 సంవత్సరాల తరువాత కూడ ఇక్కడి బిడ్డలు సిరిసిల్ల అభివృద్ధిని గుర్తు పెట్టుకునేలా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌లు అదృష్టవంతులని కోట్లాది రూపాయలను అభివృద్ధి కోసం కేటాయించడంతో పనులను చేశారని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధి కోసం తాను 40 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ పక్కన పెట్టిందని విమర్శించారు. ఇప్పటి వరకు ఒక్క పైసా అభివృద్ధి కోసం ఇవ్వలేదని 1.40 లక్షల కోట్ల అప్పులు మాత్రం రేవంత్ రెడ్డి చేశారని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి పనిమీద దృష్టి సారించాలని కేసులు పెట్టడం, జైళ్లకు పంపించడం కాదన్నారు. గ్రామసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 23 ప్రజాపాలనలో కోటి 6 లక్షల దరఖాస్తులు తీసుకుని అన్ని వివరాలు సేకరించినప్పటికి మళ్ళీ దరఖాస్తులు అడగడంతో జిరాక్స్ సెంటర్ నిర్వహకులు బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేశామని కెటిఆర్ తెలిపారు. కక్షతో కాంగ్రెస్ నాయకులు సిరిసిల్లకు నిధులు రాకుండ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనతో అధికారులు బలి అవుతున్నారని పెర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని నేరాలు పెరిగిపోవడమే నిదర్శమన్నారు. మంత్రులు గాలిమోటర్లలో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 400 రోజులు గడిచినా అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ నెల 27 నుంచి కౌన్సిలర్లు పదవులు పోయాయని బాదపడకుండ ప్రజలలో ఉండాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. పోయింది అధికారం మాత్రమేనని అభిమానం కాదని తెలిపారు. ఈ పది సంవత్సరాల కాలంలో మనం చేసిన పనులను ప్రజలకు వివరించాలని చెప్పారు. ఇప్పటి వరకు ప్రజల్లో కెసిఆర్‌పై అభిమానం చెక్కుచెదరలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, ఏనుగు మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా, రామతీర్థపు మాదవి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్, అగ్గి రాములు, గజబీంకార్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కమలం గూటికి బిఆర్ఎస్ నేత

మొదటి పేజి తరువాయి..

అసలు తన పదవీకాలం ముగిసే సమయంలో ఎందుకు పార్టీ మారుతున్నారు అనే అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి..వాటికి సమాధానం చెప్పాల్సింది మాత్రం ఆ నాయకుడే.తనని తాను కాపాడుకునేందుకు మాత్రమే పార్టీ మారుతున్నట్లు కూడా ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి..

### పార్టీ మార్పు ఎందుకు:

పదవీకాలం ముగిసే చివరి క్షణంలో ఎందుకు సునీల్ రావు పార్టీని వీడి వేరే పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారు, అనే అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..గత కొంతకాలంగా సునీల్ రావు ఓ వైపు హస్తం(కాంగ్రెస్) నాయకులతో కలిసిమెలిసి ఉంటూ, మరోవైపు కమలం(బిజెపి)తో దోస్తీ చేస్తున్నాడు..అయితే తను వెళ్లడంతో పాటు మరి కొంతమంది బిఆర్ యస్ నాయకులను కూడా పార్టీ మార్పించే ఆలోచనలో ఆయన ఉన్నట్లు సమాచారం..ఓ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండగా మరో పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది..శనివారం అధికారికంగా ఆ నాయకుడు, అతని అనుచరులు బిజెపి పార్టీలో చేరనున్నట్లు శుక్రవారం ఒక ప్రెస్ నోట్ సునీల్ రావు విడుదల చేశాడు.దీంతో జిల్లాలో బిఆర్ యస్ పార్టీకి బిగ్ షాక్ తగిలిందనే చెప్పుకోవచ్చు..

ఎది ఏమైనా ప్పటికి రాష్ట్ర రాజకీయాల్లో కరీంనగర్ జిల్లా ప్రస్తుతం హాట్ టాపిక్ అయింది..ఏ పార్టీలో చేరితే రాబోయే రోజుల్లో రాజకీయ భవిత్యం ఉంటుందో ముందస్తుగా చర్చించిన తర్వాతే బిజెపి పార్టీలో చేరేందుకు మార్గం సిద్దపరుచుకున్నట్లు తెలుస్తోంది..ఎందుకంటే తను గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ యస్ పార్టీలోకి వచ్చాడు..అయితే ఇక తనకి కొత్త పార్టీ అంటే బిజెపి నే మరి..అందుకే సునీల్ రావు, తనకు కొత్త పార్టీ అయిన బిజెపితో జత కట్టి పనిచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది....

### భూమి పత్రాలు లాక్కెళ్లి భూమి రిజిస్ట్రేషన్ చేయకుంటే

# చంపుతానని బెదిరించిన రౌడీ షీటర్, విలేఖరి అరెస్ట్

– రిమాండ్‌కు తరలింపు
– వివరాలు వెల్లడించిన సిఐ

వేములవాడ, ప్రభాతవార్త.

భూమి పత్రాలు లాక్కెళ్లి భూమి రిజిస్ట్రేషన్ చేయకుంటే చంపుతానని బెదిరించిన రౌడీ షీటర్, విలేఖరి అరెస్ట్, రిమాండ్‌కు పంపినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసులో వేములవాడ రూరల్ మండలం ఎదురుగాట్లకు చెందిన కదారి తిరుపతి, బోయినపల్లి మండలం కోరేం గ్రామానికి చెందిన రొమాల రవిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. బోయినపల్లికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఇటీవల అతని కూతురు వివాహం నిశ్చయం అయినందున అతనికి డబ్బు అవసరమై అతనికి బోయినపల్లిలో ఉన్న ఇంటిని అమ్మకం గురించి బోయినపల్లి మండల విలేఖరి అయిన రవిని సంప్రదించి, ఇల్లు అమ్మటంలో సహాయపడమని కోరగా, రవి వేములవాడకు చెందిన కదారి తిరుపతి అనే రౌడీ షీటర్‌ను తీసుకొని వచ్చి శ్రీనివాస్‌కు పరిచయం చేసి, నీ ఇల్లు కొంటాడని చెప్పి ఆ ఇంటిని 77లక్షల రూపాయలకు ధర మాట్లాడి, భయానాగా 50వేల రూపాయలు ఇచ్చి ఒక ఒప్పంద పత్రాన్ని తయారు చేశారని తెలిపారు. అందులో శ్రీనివాస్ భార్య లక్ష్మీ ఇల్లు 77లక్షలకు అమ్మినట్లు కదారి తిరుపతి స్నేహితుడైన చొప్పరి శివ కొంటున్నట్లుగా రాసి అందులో దురుద్దేశ్య పూర్వకంగా కేవలం 20లక్షలు చెల్లించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేసే విధంగా తప్పుడు ఒప్పంద పత్రాన్ని వ్రాశారని, మిగతా 57లక్షల ప్రస్తావన ఒప్పంద పత్రంలో రాయకుండా జాగ్రత్త పడ్డారని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం ఇల్లు పత్రాలని శ్రీనివాస్‌ని అడగగా, అవి బ్యాంక్ తాకట్టులో ఉన్నాయని తెలుపగా శ్రీనివాస్ అకౌంట్‌కు 3,50,000 ఒకసారి, 2,80,000 మరొకసారి పంపి అందులో నుంచి లోన్ రెండు లక్షల రూపాయలు కట్టి బ్యాంక్ పత్రాలను విడిపించుకొని మిగతా డబ్బులను డ్రా చేయించుకొని ఆ డబ్బులను తిరుపతి తీసుకున్నాడని తెలిపారు. జనవరి 10వ తారీఖు నాడు స్లాట్ బుకింగ్ చేయించుకొని శ్రీనివాస్, అతని భార్య లక్ష్మిని వేములవాడకు పిలిపించగా, రిజిస్ట్రేషన్‌కు సంతకాలు పెట్టమనగా, డబ్బులు ఇవ్వలేదు కదా మిగతా 57లక్షల గురించి కూడా ఒప్పంద పత్రంలో రాయలేదు కదా ఇవన్నీ లేకుండానే రిజిస్ట్రేషన్‌కి సంతకాలు పెట్టమంటున్నారేంటని అనుమానం వచ్చి శ్రీనివాస్ అర్జెంట్ ఇంటి దగ్గర పని ఉందని చెప్పి ఇంటికి వెళ్లిపోయాడని తెలిపారు. ఆ తర్వాత జరిగిన మోసాన్ని గ్రహించగా, రౌడీ షీటర్ కదారి తిరుపతి బోయినపల్లిలోని శ్రీనివాస ఇంటికి వెళ్లి శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులు బెదిరించి నా గురించి తెలుసు కదా నేను నాలుగు మర్డర్ కేసులు చేవాను ఏ ఒక్క దాంట్లో శిక్ష పడలేదు నా మీద రౌడీ షీట్ ఉందని, నేను చెప్పినట్లు డాక్యుమెంట్లు ఇచ్చి రిజిస్ట్రేషన్‌కు సంతకాలు పెట్టకపోతే నిన్ను, నీ కుటుంబం మొత్తాన్ని చంపేస్తానని బెదిరించి ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకెళ్లాడని తెలిపారు. తర్వాత శ్రీనివాస్ విలేఖరి రవి దగ్గరికి వెళ్లి తిరుపతి నీ స్నేహితుడు అంటే ఇల్లు తమ్ముతనన్నాను కదా డబ్బులు ఇవ్వకుండానే ఇలా బెదిరిస్తున్నాడు ఏంటి అని అడుగగా, రవి అతని గురించి నీకు తెలుసు కదా అతను అనుకున్నాడంటే ఏదైనా చేస్తాడు అవసరమైతే చంపేసినా చంపుతాడు, సక్కగా ఒక మాట మాట్లాడకుండా రిజిస్ట్రేషన్‌కు సంతకం పెట్టు, డబ్బుల సంగతి తర్వాత మాట్లాడుదామని రవి కూడా శ్రీనివాస్‌ను బెదిరించి పంపించేశాడని తెలిపారు. దీంతో వారికి భయపడి ఏం చేయాలో పాలుపోక చివరికి పోలీసులను ఆశ్రయించి రక్షణ కోరగా, బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ఫిర్యాదుని చంపుతానని బెదిరించి పత్రాలు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయకుంటే చంపుతానని బెదిరిస్తున్న కదారి తిరుపతి, రిపోర్టర్ రవిలను పట్టుకొని వారి నుంచి భూమి పత్రాలు, శ్రీనివాస్ దగ్గర తీసుకున్న మూడు చెక్కుల్లో నుంచి ఒక చెక్కు, ఒప్పంద పత్రాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని వివరించారు.

## ఐదేళ్ల పాలనలో మనింటి ఆడబిడ్డ

– చైర్ పర్సన్ మాధవి
– పతికి దగ్గ సతి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ పార్టీ మహిళ ఫైర్ బ్రాండ్. ఐదేళ్ల పాలనలో అభివృద్దే లక్ష్యంగా పనిచేసారు. మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి వార్డు కౌన్సిలర్ గా మొదలుకొని, చైర్ పర్సన్ గా బాధ్యత చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ లో మహిళ ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్న మాధవి. పార్టీ సమావేశాల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో తమదైన శైలిలో స్పీచ్ లు ఇస్తూ ఓ గొప్ప మహిళ నేతగా పేరు తెచ్చుకున్నారు. పదవి బాధ్యతలు అయిపోయేంత వరకు, నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ వస్తున్నారు. నేడు జరిగిన మున్సిపల్ చివరి సమావేశాల్లో వారు చేసిన వాఖ్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఐదేళ్ల పాలనలో తాము చేసిన అభివృద్ధి పనులను మీడియా ముఖంగా వెల్లడిస్తూ భావోద్వేగంతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నుండి మొదలుకొని తాజా ఎమ్మెల్యే వరకు అందర్నీ గుర్తు చేస్తూ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన మహిళ

భీమారం, ప్రభాతవార్త

మండల కేం ద్రానికి చెందిన చెరుకూరి లక్ష్మీ (52)అనే మహిళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం గత 5సంవత్సరాల నుండి లక్ష్మీ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ పలు ఆస్పత్రిలో పెద్ద మొత్తంలో ఖర్చుతో చికిత్స చేయించుకున్న నయం కాలేకపోయింది. దీంతో మానసికంగా కుంగిపోయిన ఆ మహిళ జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతురాలికి భర్తతో పాటూ ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడున్నారు.

## మందకృష్ణ సన్నాహక సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

తంగళ్ళపల్లి,జనవరి 24,ప్రభాతవార్త:

ఫిబ్రవరి 7 నా జరిగే లక్ష డప్పులు,వెయ్యి గొంతులు సభను విజయవంతం చేయడానికి సిరిసిల్ల పట్టణంలో జరిగే సన్నాహక సభకు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవు నేపథ్యంలో తంగళ్ళపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సావనపల్లి బాలయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నేతలు సన్నాహక సభకు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7న జరిగే లక్షల డబ్బులు వేయి గుంతల సభను పెద్ద ఎత్తున విజయవంతం చేస్తామని ఎమ్మార్పీఎస్ నేతలు పేర్కొన్నారు..


## జాతీయ జెండా వద్ద అంబేడ్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :

జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండా వద్ద డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి.భారత రాజ్యాంగ గ్రంథాన్ని రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండా వద్ద ఏర్పాటు చేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ ,ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ దూడ తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష పోస్ట్ కార్డులను పంపించే కార్యక్రమం లో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలో పాల్గొని పోస్ట్ కార్డులను పంపించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పాత దేశ సమస్యాన్ని అది శాసన రూపంలో నడిపించే రాజ్యాంగం అమలైన రోజు జనవరి 26 అని కావున గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండా వద్ద అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిరోజు విద్యాసంస్థలలో విద్యార్థి ప్రార్థన స్థానంలో భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిజ్ఞ చదివించేలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వేతర సంస్థలను ఆదేశించాలని ముఖ్యమంత్రి కి పోస్టు ద్వారా పంపించిన లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాధికార సాధన సమితి సభ్యులు అరుణ్ నేత, ఒరుగంటి భార్గవ్ రామ్, చెవుల మధ్య హన్మాండ్లు,నల్ల శ్యామ్, నరేష్, తిరుపతి, చారి,కలకోట సత్యం, రాజేందర్, లక్ష్మి నారాయణ, భారిఖాన్,మల్లేశం పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.



డివిజన్‌లోని అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని 45వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 4 ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హుల జాబితాను ప్రకటిస్తూ 45వ డివిజన్‌లో శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తూ వివరాలు వెల్లడించారు. అనంతరం కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ జాబితాలో పేరు రాని వారు ఆందోళన చెందకుండా, మరోసారి దరఖాస్తు చేసుకుంటే అర్హులైనందరికీ పథకాలను వర్తింపజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ చంద్రమౌళి, వార్డు ఆఫీసర్ అనూష, నాయకులు గులాబ్ ముస్తాఫా, ఆర్‌పి శ్యాం, సాయిదా, సాధన, సునీత తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## మిస్సింగ్ కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన బొల్ల అనూష (19) గత 18 నెలల నుండి హన్మకొండలోని ఐడి ఈసెట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటుంది. సంక్రాంతి సెలవుల్లో స్వగ్రామానికి వచ్చింది. ఈనెల 22 అర్ధరాత్రి సుమారు రెండు గంటలకి తన తండ్రి బొల్లా కొమురయ్య లేచి చూడగా అనూష కనిపించలేదు. చుట్టుపక్కల వెతికిన కనిపించకపోవడంతో తన బంధువులకు ఫోన్ చేసి అడగగా, వారు మాకు తెలియదని చెప్పడంతో జమ్మికుంట పోలీస్ స్టేషన్ వచ్చి బొల్ల కొమురయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.

## ప్రమాదవశాత్తు 50 అడుగుల లోతులో జారిపడ్డ రైతు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం నర్సింగాపూర్ వద్ద ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ లో శుక్రవారం రోజున ధరూర్ గ్రామానికి చెందిన అలిశెట్టి అంజయ్య అనే రైతు విద్యుత్ మోటార్ ను రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు 50 అడుగుల లోతులో పడిపోయాడు సమాచారం అందుకున్న అగ్నిమాపక రెస్క్యూ టీం ఆధ్వర్యంలో అతి కష్టం మీద బయటకు తీసుకువచ్చారు తీవ్ర గాయాల పాలైన రైతును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు

## రేప్ కేసు లో నిందితుడిని రిమాండ్ కి తరలింపు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

అత్యాచారం కేసులో నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సీఐ మొగిలి శుక్రవారం పేర్కొన్నారు . కరీంనగర్ కి చెందిన బాధితురాలికి జైలులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న అనంత గిరి గ్రామానికి చెందిన వెదిరే పరశురాంతో పరిచయం ఏర్పడింది . నిందితుడు గత నెల 24 న పెరోల్ పై జైల్ నుండి బయటకు వచ్చినట్లు తెలిపారు ,కరీంనగర్ లో ఉంటున్న బాధితురాలు వద్దకు ఈ నెల 20 న పల్సర్ బైక్ పై వెళ్లి అతనితో శారీరకంగా కలవాలని బెదిరించినట్లు పేర్కొన్నారు .బాధితురాలు నిరాకరించగా అప్పటికే అతని ఫోన్లో మార్ఫింగ్ చేసి ఉన్న బాధితురాలు ఫోటోలను కుటుంబ సభ్యులకు పంపిస్తానని బెదిరించి , అదే రోజు సాయంత్రం అతని బైక్ పై బాధితురాలని ఎక్కించుకొని అనంతగిరి గ్రామంలోని అతని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపారు . గత మూడు రోజుల నుంచి బాధితురాలికి ఇష్టం లేకున్నా ,చిత్రహింసలు పెట్టి బలవంతంగా శారీరకంగా కలిసి ఆమెను లైంగికంగా అనుభవించినట్లు బాధితురాలు ఫిర్యాదు లో పేర్కొన్నట్లు చెప్పారు. మరుసటి రోజున సాయంత్రం అతనితో శారీరకంగా కలవాలని బాధితురాలని వేధించగా ఆమె ఒప్పుకోకపోవడంతో ,ఆమెను కొట్టి ,బలవంతం చేయగా ఆమె గట్టిగా కేకలు వేయడముతో అతడు బాధితురాలిని బైక్ పై ఎక్కించుకొని అనంతగిరి నుంచి పెద్ద లింగాపూర్ వైపు వెళ్ళినట్లు సమాచారం బాధితురాలి ఫిర్యాదు మేరకు శుక్రవారం ఉదయం నిందితుడిని అనంతగిరి శివారులో పట్టుకొని రిమాండ్ చెందినట్లు సీఐ తెలిపారు. నిందితుని వద్ద నుండి ఒక పల్సర్ బైక్ రెండు మొబైల్స్ స్వాదీన చేసినట్లు పేర్కొన్నారు .నిందితుడుపై గతంలో మర్డర్ కేసు అవ్వగా అతడు ప్రస్తుతం జీవిత ఖైదు గా అనుభవిస్తున్నట్లు తెలిపారు .

## దొంగతనం కేసులో నిందితునికి జైలు శిక్ష

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట

దొంగతనం కేసులో 1 సంవత్సరం 5 నెలలు జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల రెండవ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి గడ్డం మేఘన మంగళవారం తీర్పు వెల్లడించినట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . 2023 లో మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ గుడిలో గల హుండీ పగలగొట్టి అందులో డబ్బులు దొంగతనం చేసిన తంగళ్లపల్లికి చెందిన సూర దేవేందర్ కు 17 నెలల జైల్ శిక్ష వేసినట్లు తెలిపారు . రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ గడ్డమీది రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ప్రేమానందం దర్యాప్తు చేసి సూర దేవేందర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనంతరం ఎస్సై సుధాకర్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ వాదించగా కోర్టు సి.ఎం.ఎస్. ఎస్.ఐ. రవీందర్ నాయుడు ,కోర్టు కానిస్టేబుల్ తిరుపతి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు . పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి గడ్డం మేఘన నిందితుడికి 1 సంవత్సరం 5 నెలలు జైలు శిక్ష విధించినట్లు ఇల్లంతకుంట ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## కళాశాలను సందర్శించిన డీఐఈఓ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తీర్ణత పెంచే విధంగా, ప్రవేశాల సంఖ్యను పెంచే విధంగా ప్రవేశాల సంఖ్యను పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్, ఎన్ఎస్ఎస్ పీఓ గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ఖాన్, నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, మొయిజొద్దీన్, వంశీ, సుబ్రహ్మణం, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రీజినల్ మేనేజర్ కోరుట్ల డిపో సందర్శన

కోరుట్ల, ప్రభాతవార్త



ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ బి.రాజ్ పట్టణంలోని ఆర్టీసీ డిపోను సందర్శించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోలోని అన్ని సెక్షన్లను సందర్శించి, ఉద్యోగులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్, ఆఫీస్ సూపరెండెంట్ గంగారాం, డిప్యూటీ సూపరెండెంట్ ఫైనాన్స్ బాబు, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్మెన్ ఖాన్, ట్రాఫిక్, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోవు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా కార్యక్రమాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఎంపిక చేసే ఉద్దేశ్యంతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని యూసుఫ్నగర్, వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయినిపల్లి సత్యంరావు, కొంతం రాజం, వెంకటేష్గౌడ్, సురేష్గౌడ్, శంకర్గౌడ్, లింబాద్రి, రాజేందర్, రవీందర్రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని 22వ వార్డులోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు గంగాధర్, రాజేష్, రాజ్కుమార్, కర్ణాకర్, రాధ, ఖలీల్, ముఖీం, ఆర్పీ మాధురి, అంగన్వాడీ టీచర్స్ హైమద్, సాయి ఈశ్వరి, రాజేష్, రాములను ఆ వార్డు కౌన్సిలర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్ స్వప్నలు కాళ్లు కడిగి ఘనంగా సన్మానించి, నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పీయం నరేంద్రమోదీ బాటలో వీరందరికి ప్రయాగ్ రాజ్లో జరుగుతున్న మహా కుంభమేళా నుండి త్రివేణి సంగమమైన గంగా, యమునా, సరస్వతీ, గంగజలాలతో పాటూ పాదాలు కడిగి నూతన వస్త్రాలు అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం 4గంటల నుండి ప్రతి వార్డులో ఎంతో శ్రమిస్తూ పట్టణాన్ని శుభ్రంగడా ఉంచుతున్నారని, ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ కార్మికులు కష్టం వల్లనే ప్రతి వార్డులో శుభ్రంగా ఉంటుందని కార్మికులకు కొనియాడారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, పట్టణ కార్యదర్శి చెట్లపల్లి సాగర్, ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, రాజేందర్, నరేష్, ధనుంజయ్, రాజశేఖర్, సంజీవ్, సాయికృష్ణ, రాహుల్, అశోక్, సురేష్, లత, సంధ్య, విజయ్, రాజేష్, రాహుల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల స్మారక స్థూపం నిర్మాణానికి భూమిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కోరుట్ల ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సార్మక స్థూపం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల స్మారక స్థూపం ఎక్కడ లేదని, ఇలాంటి మంచి ఆలోచన ఇప్పటి వరకు ఎవరికీ రాలేదని, తన వంతు కృషిగా ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఇలాంటి స్థూపం మొట్టమొదటిసారి కోరుట్ల పట్టణంలో ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందుకు ప్రెస్క్లబ్ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూంలు ఇండ్లు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, శికారి రామకృష్ణ, సలీం పారుఖీ, ఆకుల మల్లికార్జున్, అంజుగౌడ్, శ్రీనివాస్, రాజేందర్, ఇలియాస్ఖాన్, రాజరెడ్డి, ముబీన్, సాజిద్ అలీ, నవీన్, నారాయణ, శంకర్, లక్ష్మణ్, చిరంజీవి, సాయికృష్ణ, ముసావీర్, రమణ, సంతోష్, ప్రభాకర్, అలీ హైమద్, సజ్జు, నవాబ్, నరేష్, సంతోష్, గోపి, మూర్తి, శంకర్శర్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖేష్కు డాక్టరేట్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బెజ్జారపు వేణుగోపాల్ కుమారుడు ముఖేష్కు జేఎన్టీయూ గౌరవ డాక్టరేట్ను ప్రకటించింది. భౌతిక శాస్త్ర విభాగంలో ధృవ బైనరీ ద్రవ మిశ్రమాలపై ప్రయోగాత్మక, గణన అధ్యయనముకు గానూ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లోని విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ముఖేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. గతంలో ముఖేష్ సోదరి బెజ్జారపు మౌనిక తొలి ప్రయత్నంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. డాక్టరేట్ పట్టా పొందనున్న ముఖేష్ను కుటుంబ సభ్యులతో పాటూ పలువురు అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కుత్తల నరేష్ ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కావడం, ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిన అద్నాన్ కార్ వాష్ కంపెనీ సభ్యులు రూ. 9వేలతో పాటూ పలువురు మరో వేయి రూపాయలతో రూ. 10వేల 5వందల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే తహశీలా ్దర్ వసంత తక్షణ సహాయం కింద 50కిలో రేషన్ బియ్యంను ఆర్ఐ రమేష్ ఆధ్వర్యంలో అందించగా, ప్రతి నెల 35కిలోల బియ్యం కార్డు మంజూరీ చేస్తామని హామీ ఇచ్చారు.

## డ్రైవర్స్ డే వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రోడ్డు ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై ఆర్టీసీ ఉద్యోగులు, స్కూల్ పిల్లలతో కోరుట్ల బస్ డిపో గేట్ నుండి డ్రైవర్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల డీటీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యతని సెల్ఫోన్ డ్రైవింగ్కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## స్వేచ్ఛ సాహిత్య-సామాజిక సేవా సంస్థ 9వ వార్షికోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్లో స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవాసంస్థ 9వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. గత ఎనిమిదేళ్ల కాలంలో సంస్థ చేసిన కార్యక్రమాల నివేదిక చదివి వినిపించగా, విద్య-వైద్య, ఆరోగ్యం సామాజిక సేవలందించి నైపుణ్యాన్ని కనబరిచి వాళ్లకు సన్మానాలు చేస్తూ ప్రోత్సాహించడం అభినందనీయమన్నారు. మతాలు వేరయిన మనుషులంతా ఒక్కటేనని, మానవుడే మాధవుడిగా ప్రతి మనిషి గ్రహించాల్సిన అవసరముందన్నారు. మానవీయ విలువలకు మాత్రం భంగం కలుగకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతంటూ అభిప్రాయపడ్డారు. అనంతరం శ్యామ్సుందర్, ఆనందం, మౌలానా, మజీంకాశీం, ఇమామ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వొటారి చిన్నరాజన్న, చెన్న విశ్వనాథం, ఇలియాస్ఖాన్, రాచకొండ పెద్దదేవయ్య, నాగేశ్వర్రావు, రాస భూమయ్య, నాగరాజు, శ్యామ్, దిలీప్, గౌతమ్, గోపి, మారుతి, లక్ష్మీనారాయణ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్స్ పతాకావిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక కేరళ హైస్కూల్లో స్పోర్ట్ గేమ్స్లలో భాగంగా ప ట్టణ సీఐ సురేష్బాబు పాల్గొని ఒలంపిక్స్ టార్చ్ వెలిగించి, ఒలంపిక్స్ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులంతా మార్చ్ఫాస్ట్ సీఐ సురేష్బాబు గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతూ క్రీడలు శరీరక దృఢత్వానికి చాలా అవసరమని, విద్యార్థులు క్రీడలతో పాటూ చదువు పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, చైర్మెన్ ఎంఏ.హాది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని చైతన్యపరచడంలో ముందుండేది జర్నలిస్టులే

మేడిపల్లి, ప్రభాతవార్త

ప్రజల్ని చైతన్యపరచడంలో ముందుండేది జర్నలిస్టులే అని మేడిపల్లి ఎస్సై శ్యామ్రాజ్ అన్నారు. ప్రెస్క్లబ్ నూతన క్యాలెండర్ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే అన్ని శాఖల వివరాలు, నిధులు, అభివృద్ధిపై సమాచారాన్ని ప్రజలకు తెల్పుతూ విద్యార్థులు, యువత వ్యసనాలకు బానిస కాకుండా పోలీసు శాఖ ఏర్పాటు చేసే కార్యక్రమాల్ని అందరికీ చేరవేడయంతో ప్రతికలే కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్క్లబ్ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు పుల్లూరి దేవయ్య, ఎండి.రహీం, గౌరవాధ్యక్షులు ఎదులాపురం దయాకర్, ప్రచార కార్యదర్శి కుందారపు ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, పుప్పాల రాంరెడ్డి, ప్రవీణ్రావు, మల్లేశంగౌడ్, ప్రేమ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తి చేసే బాధ్యత నాది
- శుద్ధ జలం అందించడమే అమృత్ 2.0
- స్థల సేకరణకు లక్ష ఆర్థిక సాయం
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త :

అర్హులైనా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం శుక్రవారం రాయికల్ పట్టణంలోని 10,11,12 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి 11 వార్డు ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా నిరుపేదలకు లబ్ధిదారులకు మంజూరు చేయడానికి అధికారులు గత నెలకు పైగా సర్వేలు చేయడం జరిగిం దన్నారు.కొంత మంది లిస్టులో పేర్లు రాకపోతే మాకు ఇల్లు,రేషన్ కార్డులు రావు అని భయాందోళనలకు గురి అవుతున్నారని ప్రజా పాలనలో లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియని అన్నారు.ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని లిస్టులో పేర్లు రాకపోతే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని సూచిం చారు.గత ప్రభుత్వ హయంలో ఏ ఒక్క అధికారి వచ్చి రేషన్ కార్డులను ఇస్తామని,ఇళ్లను ఇస్తామని మిటింగ్ పెట్టి ఒక్క దరఖాస్తు తీసుకోలేదని, సిఎం రేవంత్ రెడ్డి మార్పు కోరుకోనీ అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వాలని గ్రామ గ్రామాన గ్రామ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్ అందించ మన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పై ఆధారపడకుండా ఆరోగ్యశ్రీ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. త్రాగునీటి సమస్యను తీర్చుటకు అమృత్ 2.0 … స్థలం కొనుగోలుకు లక్ష ఆర్థిక సాయం అందిస్తా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని లక్ష్యంతో మిషన్ 2.0 పథకాన్ని ప్రవేశపెట్టిం దన్నారు. ఇందులో భాగంగానే రాయికల్ పట్టణంలో త్రాగునీటి సమస్యను తీర్చేందుకు అమృత్ 2.0 పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అందుకు స్థల సేకరణ చేపట్టాలన్నారు. మున్సిపల్ నుండి స్థలం కొనుగోలుకు తీర్మానం చేపడితే కలెక్టర్ నుండి ఆమోదం చేపిస్తానని హామీ ఇచ్చారు. దాతల



సహకారంతో స్థలాన్ని కొనుగోలు చేపడితే తన వంతు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తానని ప్రకటించారు. గతంలో రాయికల్ పట్టణంలో నిర్మాణ తలపెట్టిన 60 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అసంపూర్తిగా ఉన్నాయని నిధులు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. 2014 సంవత్సరంలో రాయికల్ పట్టణంలో త్రాగునీటి సమస్య ఏర్పడితే నీటి సమస్యను అధిగమించామన్నారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ చైర్మన్ మోర హన్మాం డ్లు,ప్రత్యేక అధికారి విద్యాధికారి రాము,వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి,కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,కౌన్సిలర్లు మ్యాకల అనురాధ రమేష్, మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి, వల్లకొండ మహేష్,మేనేజర్ వెంకటి, మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,కడకుంట్ల నరేష్, షాకీర్, గోపాల్,గంగారెడ్డి,శివ,రాజీవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బీర్పూర్ అభివృద్ధి ప్రదాత శకం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కేంద్రంలోని బీర్పూర్ గ్రామవాసి అయినా భైరవేణి ఆంజనేయులు బుధవారం రోజు స్వర్గస్తులైనారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆంజనేయులు బీర్పూర్ గ్రామ అభివృద్ధిలో ముఖ్యంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి ప్రదాత గా ప్రజలందరికీ సుపరిచితులు. మొదట నుండి తను పుట్టి పెరిగిన గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఉన్నారని ముఖ్యంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి అంటే తనకు ప్రాణం అని దేవాలయ అభివృద్ధిలో మొదటి నుండి అన్నీ తనై దైవాన్ని స్మరిస్తూ నరసింహ స్వామి గుడి అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పని చేశారని దేవాలయ అభివృద్ధి కోసం చాలా కృషి చేశారని గ్రామస్తులు తెలిపారు. దేవాలయం దగ్గర వైకుంఠ ద్వారం కమాన్ నిర్మాణం, గ్రామపంచాయతీలో అనేకసార్లు ఉప సర్పంచ్ గా పనిచేసి ప్రజలకు సేవ చేసినా అనుభవం ఇప్పటికీ వయసు పైబడినప్పటికీ నరసింహస్వామి దేవాలయానికి సంబంధించి ఇంకా అభివృద్ధి చేయాలని తన కుటుంబ సభ్యుల ద్వారా ప్రోత్సాహం అందిస్తూ తన చివరి రోజులలో కూడా దేవాలయం అభివృద్ధి చెందాలని అభివృద్ధి కోసం నిధులు సేకరించాలని తన కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరికి మంచి మార్గదర్శిగా నిలిచి బీర్పూర్ మండల గ్రామ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆంజనేయులు లేని లోటు ఎవరు పూడ్చలేరని నిస్వార్థంగా నిత్యం భగవంతుని సన్నిధి అభివృద్ధి కాంక్షించే మంచి మనసున్న వ్యక్తి మన నుండి దూరం కావడం చాలా బాధాకరమైన విషయమని గ్రామస్తులు తెలుపుతున్నారు. శ్రీరాముని బంటు ఆంజనేయులు మాదిరి గా గ్రామానికి ఆంజనేయులు వెన్నుముకగా తను నిత్యం స్మరించే దైవంలోనే లీనమై అందరిని విడిచి వెళ్లిపోయారని శోకతప్త హృదయాలతో సంతాపం తెలుపుతూ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని బీర్పూర్ మండల ప్రజలు తెలుపుతున్నారు.

## ఎమ్మెల్సీ ని కలిసిన డీఈ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని వారి నివాసం ఇందిరా భవన్‌లో శుక్రవారం జగిత్యాల మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ నాగేశ్వర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీకి డి ఈ నాగేశ్వ రరావు పూల బోకు అందించగా, వారికి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్ని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కి సుమారు 200 మంది జగిత్యాల జిల్లా మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. 25 తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. మరియు గెలుపొందిన విజేత జట్టులకు 25 వ తెదిన బహుమతి ప్రధానోత్సవం జరుగనున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమం లో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్ మరియు నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ మారం గణేష్ మరియు క్రీడ కారులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లిలో ప్రజా పాలన గ్రామసభ

### -పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలం లో లక్ష్మి దేవి పల్లి గ్రామము లో ప్రజాపాలన గ్రామసభ శుక్రవారం నిర్వహిం చారు ముఖ్య అతిధి గా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు అయన మాట్లాడుతు దరఖాస్తు చేసు కోవాడానికి నిరంతర పక్రియ అన్నారు. గ్రామ, సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. తాజాగా, ప్రభుత్వం గ్రామ, వార్డు సభల్లో ప్రకటించే జాబితా దరఖాస్తులు మాత్రమేనని..ఎవరూ ఆందోళన చెందవద్దని దరఖాస్తుల జాబితాలో లేని వారందరూ దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ గంగాధర్, డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, కార్యదర్శి సర్వ శ్రేష్ఠ, నాయకులు , తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## సన్నహక సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా నగరంలో మహా ప్రదర్శన విజయవంతం చేయడం కోసం అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల లో సన్నాహక సదస్సుకు నిర్వహించరు. ఈ సదస్సు కు జగిత్యాల నియోజకవర్గ నాయకులు ప్రత్యేక వాహనాలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్, పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్, రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు మారంపల్లి విజయ్, నలవాలా లక్ష్మణ్, తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని 44వ వార్డులో ఆయన ప్రజా పాలన గ్రామసభల్లో పాల్గొని కాలనీ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారి అర్హతల మేరకు అధికారులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చుతారని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవార్గాలకు నాలుగు పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలని భావిస్తుందన్నారు. వార్డు సభల ఇంచార్జ్ ఆఫీసర్ సాయికుమార్, అంగన్వాడి టీచర్లు తిరుమల దేవి, గజాల జబీన్ ఉన్నారు.

## విద్యార్థుల్లోని ప్రతిభని వెలికి తీయడానికి టాలెంట్ పరీక్షలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు నాలెడ్జ్ అస్సెస్మెంట్ టెస్ట్ కాట్ రెండవ లెవెల్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ సదుల మాధురి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభని వెలికి తీయడానికి ఇటు వంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. అకాడమిక్ డీన్ నరేష్ మాట్లాడుతూ కె ఏ టి ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులు గణితం లో 6 మంది ఫిజిక్స్ 6 మంది కెమిస్ట్రీ 13 మంది ,మొత్తంగా 25 మంది ఎంపిక అవ్వడం జరిగింది అందులో జి. అలంకృత, పి.మహాలక్ష్మి, బి జి.జాగృతి , ఏ.త్రినయన్ 1000 రూపా యలు నగదు బహుమానం పొందరన్నారు. కార్యాక్రమంలో పాఠశాల ఏజిఎం రాజు, డిఎసి సదాశివ రెడ్డి ,అకాడమిక్ డీన్ నరేష్, ఒలంపియాడ్ ఇంచార్జ్ ఎం.అంజలి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామసభలో ప్రోటోకాల్ లొల్లి

**-కాంగ్రేస్, బిఆర్ ఎస్ పార్టీల నాయకుల బాహాబహి**
**-గ్రామ సభలో అర్హత ఉన్న వారి పేర్లు లేవంటూ లబ్ధిదారులు ఆందోళన**
**-అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేస్తామని తెలిపిన ఎమ్మెల్యే సంజయ్**

మెట్ పల్లి/మల్లాపూర్,ప్రభాతవార్త:

మెట్పల్లి పట్టణంతో పాటు మల్లాపూర్ మండలం కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రోటోకాల్ లొల్లితో ఇరు పార్టీల కార్యకర్తలు బాహాబహి పొట్లాడు కోవడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే..పట్టణంలో 21 వార్డులో జరిగిన గ్రామసభలో కేసీఆర్ పథకాల గూర్చి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడు తుండగా..కాంగ్రేస్ నాయకులు కల్పించుకుని సీఎం రేవంత్ రెడ్డి పథకాల గూర్చి మాట్లాడాలని అనగా..ప్రోటోకాల్ ప్రకారం సభ జరుగుతుండగా మీరెందుకు వచ్చారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ను ఎమ్మెల్యే ప్రశ్నించడంతో కాంగ్రేస్, బిఆర్ ఎస్ నాయకుల మధ్య లొల్లి మొదలైంది. అలాగే మల్లాపూర్ లో గ్రామ సభకు ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ ప్రారంభించి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను వివరాలు చదివిన కొద్దిసేపటికి గ్రామసభ ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే ఫొటో లేదంటూ బీఆర్ఎస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. బీఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీని చించి వేసి నిరసన వ్యక్తం చేశారు. దాంతో బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకుల మధ్య గంటసేపు తోపులాట జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింగరావు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అటు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగిన తర్వాత ఒకే వేదికను ఇద్దరు నాయకులు పంచుకుని గొడవలతో లాభం లేదు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ సభకు వచ్చిన గ్రామస్తులు అసలు ఇది మా సమస్యల గురించి చెప్పుకోవడానికి వచ్చిన సభలా లేదని, పార్టీలు ఏర్పాటు చేసిన రాజకీయ సభలా ఉందంటూ విమర్శలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కలుగజేసుకొని అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు వ్యవహరించొద్దని అన్నారు. ఎలాంటి గొడవలు





లేకుండా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. నర్సింగరావుతో ఎన్నో వేదికలు పంచుకున్నానని, ఏ వేదికలోను గొడవలు జరగలేదని, ఇక్కడే కొందరు నాయకులు గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్,తహసీల్దార్ వీర్ సింగ్, ఏవో లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి లింగం,ఆకుల లింగారెడ్డి, జలపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

## గంబీర్పూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కి వినతి

కథలాపూర్, నప్రభాతవార్త:



కథలాపూర్ మండలంలోని అతిపెద్ద గ్రామం అయినా గంజిపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు గ్రామసభలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు కాగా మండలంలోని అతిపెద్ద గ్రామం అని గంభీర్ పూర్ గ్రామాన్ని మండలంగా చేయడం వల్ల ఈ చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి అనువైనంతగా ఉందని వారు కోరారు ముఖ్యమంత్రి గారికి ఆర్థిక శాఖ మంత్రికి విన్నవించడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పోతు శేఖర్ దాసరి జలంధర్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతోటే గ్రామ సభలు నిర్వహిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ భరోసా రైతు భరోసా రేషన్ కార్డుల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా ఈరోజు మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో జువ్వాడి కృష్ణారావు గ్రామసభలో పాల్గొన్నారు జువ్వాడి కృష్ణారావుతో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ అధికారులు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాలసాని ప్రణయ్ సి డి సి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి కొత్తపెల్లి రాజేందర్ కొత్తపెల్లి రాజారెడ్డి గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్ని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కి సుమారు 200 మంది జగిత్యాల జిల్లా మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు ఈరోజు మరియు రేపు జరగనున్నాయి. నిర్వాహకులు తెలిపారు 25 తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. మరియు గెలుపొందిన విజేత జట్టులకు 25 వ తెదిన బహుమతి ప్రధానోత్సవం జరుగనున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమం లో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్ మరియు నెహ్రు యువకేంద్రం వాలంటీర్ మారం గణేష్ మరియు క్రీడ కారులు పాల్గొన్నారు.

## డ్రైవర్‌లు బాధ్యతతో విధులు నిర్వహించాలి

డిఎస్పీ రాములు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ఆర్టీసీ డ్రైవర్ లు బాధ్యత తో విధులు నిర్వహించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని మెటుపల్లి డిఎస్పీ రాములు పేర్కొన్నారు. మెటుపల్లి ఆర్టీసీ బస్ డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు2025 కార్యక్రమం లో భాగంగా శుక్రవారం డిపో మేనేజర్ దేవరాజ్ ఆధ్వర్యంలో డైవర్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ రాములు హాజరై మాట్లాడుతూ.. ప్రైవేటు వాహనం లారీ కి ప్రమాదం జరిగినట్లయితే లారీ లో ఉన్న గూడ్స్ అంటే వస్తువులు పాడవుతాయి, కానీ ఒక బస్సు డ్రైవర్ నడుపుతున్న బస్సులో 50 మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు కనుక వారు చాలా జాగ్రత్తగా ప్రమాదం జరగకుండా నడపాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి డిపో నుండి కొత్త బస్టాండ్ వరకు శ్రీ సాయి చైతన్య స్కూల్ పిల్లలతో ర్యాలీగా స్లోగన్ చేస్తూ బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెటుపల్లి ఎస్ ఐ. కిరణ్ కుమార్, మెకానిక్ సూపర్వైజర్ రెడ్డి,ఆఫీస్ డిప్యూటీ సూపరిండెంట్ పవన్, ఆగయ్య, సురేష్,నాగన్న, ప్రభాకర్,నారాయణ, నాగేశ్వర్, అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నేడు పూలే దంపతుల విగ్రహ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

గాంధీజీ కంటే ముందుగా మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే,సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలను నేడు శనివారం హౌజింగ్ బోర్డ్ లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే పార్కు లో జగిత్యాల పురపాలక సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉదయం 9 గంటలకు ఆవిష్కరించనున్నారు.అంటరాని తనం,కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణ కోసం పూలే కృషి చేశారు.అతని భార్య సావిత్రీబాయి పూలే భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు.సావిత్రీబాయి పూలే సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని ప్రతి ఏటా జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అధికారికంగా నిర్వహణ కు ఆదేశాలు జారీచేసింది.

## బిల్లులు చెల్లించలేదని మాజీ సర్పంచ్ ఆత్మహత్యా యత్నం

మల్లాపూర్,ప్రభాతవార్త:




మండలంలోని మొగిలిపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు తాను చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించడం లేదని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్ తహసీల్దార్ వీర్ సింగ్ ఆధ్వర్యంలో మొగిలి పేట గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించగా.. మాజీ సర్పంచ్ చేసిన పనులకు సంబంధించిన రూ.18 లక్షల బిల్లులు ప్రభుత్వం చెల్లించడం లేదని, అర్హత ఉన్న సామాన్య ప్రజలకు పథకాలు అందట్లేదని అన్నారు. గ్రామ సమస్యలపై, లబ్ధిదారుల గురించి మాట్లాడకుండా చేసారని వాపోతు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేసాడు..దీంతో ఒక్కసారిగా గ్రామ సభలో ఉద్రిక్తత పరిస్థితిని నెలకొంది. అధికారులు గ్రామ సభను అర్ధాంతరంగా ముగించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే బాధితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## బోరుని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్,ప్రభాతవార్త:

మండలంలోని రాఘవపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నీటి కొరత ఉందని బిఆర్ ఎస్ నాయకులు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి ప్రైమరి పాఠశాలలో బోరు వేయించి శుక్రవారం బోరుని ప్రారంభించడం జరిగింది. అనంతరం అడగగానే బోరు వేయించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ నారాయణ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, ఉప సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు అమీనొద్దీన్, బైరి రవికుమార్ యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రాకేష్ యాదవ్ నాయకులు బండి రాజు, మైలారపు బుమన్న, బైరి రాజుకుమార్, మద్దెల నారాయణ, సోము సతీష్, నత్తి మనోజ్,మాధం సాయన్న, సట్ట లక్ష్మణ్,జగన్నాగధం, జలపతి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు

**- నిరంతరంగా నమోదు కార్యక్రమం**
**- పత్తికుంటపల్లె గ్రామసభలో**
**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి**

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:

ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే నూతన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్య నారాయణ పేర్కొన్నారు . శుక్రవారం పత్తికు టపల్లి లో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభల్లో వెల్లడిస్తున్న జాబితాల్లో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు . పేర్లు లేని వారి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు. మండలాలు, మున్సిపాలిటీలు, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన సభలో సమర్పించిన దరఖాస్తుల్లో తప్పులు దొర్లడం వల్లనే కొందరి పేర్లు ఆయా పథకాల కింద నమోదు కాలేదని తెలిపారు. సమగ్రంగా దరఖాస్తులు అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం, ఆధార్ నెంబర్ సరిగావేయక పోవడం వంటి తదితర కారణాల వల్లనే వారి పేర్లు జాబితాల్లో నమోదు కాలేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన స్పష్టం



చేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను పట్టించుకోవద్దని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సాయ నిధి చెక్కులను అందించారు . ఈ కార్యక్రమంలో అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,గ్రామస్తులు పాల్గొన్నారు .




## వీర్నపల్లి మండల బిసి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మండల బిసిల ఐక్యత కోసం పోరాడుతాం
-అధ్యక్షులు పర్మల మల్లేశ్ యాదవ్

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల బి సి సంక్షేమ సంఘం నూతన కమిటీని శుక్రవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా పర్మాల మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు బుచ్చగారి రాకేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్, కార్యదర్శి అబ్బన వేణి నరేష్, ప్రధాన సలహాదారుడు శీర్ల శ్రీనివాస్,ఆకుల మహేందర్ గౌడ్, బండారి మహేష్ ,బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు దయ్యాల అంజి, మండల సోషల్ మీడియా ఇన్చార్జి రాయిని శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు జోగినపల్లి ప్రశాంత్,దేశరాజు, దేవయ్య, బోద పృథ్వీరాజ్, సుతారి దేవరాజు, మోహన్,ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మండల అధ్యక్షులు పర్మల మల్లేశం మాట్లాడుతూ మండల బిసిల ఐక్యత కోసం పాటుపడుతూ వారి ఆత్మగౌరవనికి ఎలాంటి భంగం కలుగకుండా ఉంటు బిసిల అభివృద్ధి కొరకు అందుబాటులో ఉంటు రాజ్యాధికారం కోసం ముందుండి నడిపిస్తానని అన్నారు తనకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా కార్యవర్గనికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా భాగస్వామ్యానికి ప్రభుత్వం పెద్దపీట

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వం అమలువరిచే ప్రతి సంక్షేమ పథకంలో మహిళా భాగస్వామ్యానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం నర్మాల సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్స వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాస్మోటిక్, మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందని వివరించారు. అలాగే ప్రతి హాస్టల్ కు ప్రత్యేక అధికారిని కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని రకాల పాఠశాలలో ఒకే రకమైనటువంటి నూతన భోజన పట్టిక డైట్ మెనూ ప్రకటించడం జరిగిందన్నారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థులకు నెయ్యి, చికెన్, మటన్ అలాగే వెజిటేబుల్ సంబంధించినటువంటి అంశాలలో వినూత్నమైన విప్లవాత్మకమైన మార్పులను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా డైట్ చార్జీలను కూడా పెంచడం జరిగిందని వివరించారు. మహిళల భద్రత కోసం కోసం నిరంతరం షీ టీంలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు పనిచేస్తున్నాయని తెలిపారు. అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు సహ బాలికలు మహిళల సంరక్షణ కోసం అనేక పథకాలు ప్రకటించడం జరిగిందని వెల్లడించారు. వాటిలో గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ప్రతి పథకంలో మహిళా భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం జరుగు తుందని వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తూ వాటన్నింటిలో ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు పిల్లల అభ్యున్నతి కోసం అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తరపున బాలికల కోసం బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలు లింగ వివక్షతను అరికట్టడానికి మహిళల సాధికారికత పెంపొందించడానికి కృషి చేయడం జరుగుతుం దన్నారు. రాజ్యాంగం ద్వారా మహిళలకు ఇచ్చిన ప్రత్యేక హక్కులు వివిధ చట్టాల ద్వారా మహిళల కోసం తీసుకున్న ప్రత్యేక చట్టాలు మహిళల కోసం ఉన్న ప్రత్యేక పథకాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ గల విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఎందరో మహిళలు ఆదర్శవంతంగా అనేకమైన టువంటి రంగాలలో కృషిచేసి సమాజం యొక్క అభ్యున్నతికి తోడ్పడుతున్నారని మహిళల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి, ప్రిన్సిపల్ సృజన, డిహెచ్ కోఆర్డినేటర్ రోజా, సిబ్బంది దేవిక, రమ్య, సఖి సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక లతోపాటు వైస్ ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

డి ఆర్ డి ఓ శేషాద్రి


తంగళ్ళపల్లి,జనవరి 24,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో డిఆర్డిఓ శేషాద్రి శుక్రవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతాయని పేర్కొన్నారు.రేషన్ కార్డులు వచ్చేలా చూస్తామన్నారు.అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నేత మందాటి తిరుపతి యాదవ్, గ్రామస్తులు,అధికారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ ఎక్కి రైతు నిరసన

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎక్కి రైతు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు . మండలంలోని ముస్కాని పేట గ్రామానికి చెందిన సిరవేణి రాజేశం తన వ్యవసాయ భావి వద్ద నున్న విద్యుత్ మోటార్ లో వోల్టేజ్ కారణంగా కాలిపోతుందని నిరసన వ్యక్తం చేశారు .బావికి దగ్గరలోనే ట్రాన్స్ఫార్మర్ ఉన్న ప్రతి సారి లోవోల్టేజ్ సమస్య ఏర్పడుతుందని అధికారులకు విన్నవించినా ఫలితం లేక పోవడముతో నిరసన తెలియజేశానని పేర్కొన్నారు .అనేక మంది రైతులు అనుమతి లేకుండా మోటర్లను నడిపిస్తున్న విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు . సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని నిరసన తెలిజేస్తున్న రాజేశం కు సంబంధిత అధికారులకు సమస్య వివరిస్తామని హామీ ఇవ్వడముతో బాధితుడు కిందకు దిగాడు . సమస్య వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని పోలీసుల కాళ్ళు పట్టుకొని వేడుకున్నాడు .

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమాలు అందు తాయని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అన్నారు. పట్టణం లోని పలు వార్డులలో ప్రజాపాలన వాటి సభలు నిర్వహించారు. సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నిరంతర ప్రత్యేక ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన జాబితా ప్రకటనపై గ్రామస్తుల గగ్గోలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకై శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సముద్ర లింగాపురం గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల తీరుపై ప్రజలు గగ్గలు పెట్టారు. ప్రజా పాలనకు ముందు అధికారులు నిర్వహించిన సర్వే తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీవో అనుముల రాజేందర్ అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభ నిర్వహించగా మొదట ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా చదివి వినిపించగా అర్హులకు కాకుండా భూమి ఉన్న అనర్హులకు భరోసా పథకం కింద ఎలా ఎంపిక చేశారని పలువురు గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ జాబితాలో చోటు కల్పించాలని పలువురు మహిళలు మండిపడ్డారు. ఇల్లు ఉన్న వారికే మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు చదివి వినిపించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్వహించిన సర్వే తీరుపై మండిపడ్డారు. అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో పలువురు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కెకె మహేందర్ రెడ్డి



### తక్షణసాయంగా 50 వేల రూపాయల చెక్కు బాధిత కుటుంబానికి అందజేత

తంగళ్ళపల్లి,జనవరి 24,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన జక్కని మహేష్ ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని ఇంటికి వెళ్ళే దారిలో గురువారం రోజున గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించాడు. కుటుంబ పెద్దదిక్కుని కోల్పోయి దినస్థితిలో ఉన్న జక్కని మహేష్ కుటుంబాన్ని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రభుత్వ పరంగా మంజూరైన రూ.50,000 /రూపాయల చెక్కును తాసిల్దార్ జయంత్ కుమార్ తో కలిసి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా అధైర్య పడవద్దు అని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి మహేందర్ రెడ్డి మనోధైర్యం కల్పించారు.ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ), ఏఎంసి డైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బేరినేని రాము,మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్, జిల్లా కాంగ్రెస్

# గ్రామసభలో గందరగోళం... ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై టమాటో, కోడిగుడ్లతో దాడి

## బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య మాటల యుద్ధం... రసా.. భాసా..

జమ్మికుంట/హుజురాబాద్: ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు చెందే విధంగా నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామసభలు చివరి రోజున హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్‌లో నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నేతలతో హాజరుకాగా, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామసభ వేదిక వద్ద ఆ పక్కనే ఉన్న కాంగ్రెస్ నాయకులు కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో వేదికపైన కూర్చున్న కౌశిక్‌రెడ్డి అధికారుల అనుమతితో మైకు తీసుకుని, కండిఊడుపు చర్యలు గ్రామసభలు నిర్వహించకుండా అర్హులైన పేదలందరికి ప్రభుత్వ ఫలాలు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మాట్లాడుతుండగా, ఆ సభలో కొంత మంది కాంగ్రెస్ శ్రేణులు వేదికపైకి కోడిగుడ్లు, టమాటోలు విసరడంతో, వేదికపై ఉన్న ఎమ్మెల్యేతో పాటు సభను నిర్వహిస్తున్న అధికారులపై టమాటోలు, గుడ్లు పడ్డాయి. దీనితో అక్కడే ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కౌశిక్‌రెడ్డి వెంట వచ్చిన నాయకులు కాంగ్రెస్ నేతలపై కుర్చీలు విసిరారు. దీనితో గ్రామసభ 5నిమిషాల వ్యవధిలోనే రసాభాసాగా మారిపోయింది. ఇరువర్గాల మధ్య ఇష్టానుసారంగా మాటల యుద్ధం మొదలవడంతో, ఉద్రిక్తతగల పరిస్థితులు నెలకొన్నాయి. ఆ వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరు పార్టీల నాయకులను సమాదాయించే ప్రయత్నం చేసారు. గ్రామసభ సజావుగా సాగేలా చూడాలని కమలాపూర్ మండల అధికారి గుండె బాబు ఇరు పార్టీల నేతలకు పదే పదే విజ్ఞప్తి చేసారు. దీనితో గొడవ సద్దుమనిగింది. అనంతరం అధికారులు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారుల జాబితాను చదువుతుండగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కలగజేసుకుని, వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి చేతులు దులుపుకున్నదని, పథకాల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఆనాడు కేసిఆర్ ప్రభుత్వ హయాంలో 6లక్షల 50 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు రాష్ట్రంలో ఎందుకు ఇవ్వలేక పోయారో..? ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ప్రజలను ఓట్ల కోసం, ఇంక ఎంత కాలం మభ్యపెడుతారని..? ప్రజల పక్షాన మాట్లాడడానికే ఈ గ్రామసభకు వచ్చానన్నారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ప్రతి ఒక్కరికి ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఇప్పుడేమో జాబ్ కార్డు కల్గి, 20రోజులు పనిచేసిన వారికి మాత్రమే ఆత్మీయ భరోసా ఇస్తామని ప్రభుత్వం షరతులు విధించడం ఏమిటని,...? ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. కమలాపూర్ మేజర్ గ్రామపంచాయితీలో 651మందికి ఇండ్లు కట్టుకోవడానికి భూమిలేదని సర్వేలో అధికారులు చెప్పినప్పుడు ఆ 651మందికి ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు ఇవ్వవల్సిందేనని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. కమలాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హులుగా గుర్తించిన 1440 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రైతులకు రైతు భరోసా కింద 15వేల రూపాయలు ఇస్తామని చెప్పి, ఇప్పటికి రెండు సీజన్‌లలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎగవేసిందని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. గ్రామసభల్లో ఇలా ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే, కాంగ్రెస్ నాయకులు తమపై దాడులు చేస్తున్నారని, వారి కుట్రలు, కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. తాను మాట్లాడకుండా తన ప్రసంగాన్ని అడ్డుకుంటున్న డుప్లికేట్ కాంగ్రెస్ నాయకులకు తాను హెచ్చరిస్తున్నట్లు కౌశిక్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తన మోచేతి నీళ్లు తాగిన వారే ఇప్పుడు, మళ్లి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి మొరుగుతున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని, ఆసభలో ఓ కాంగ్రెస్ కార్యకర్త ప్రశ్నించగా...? ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు నన్ను అడిగితే సమాధానం చెబుతానని, డుప్లికేట్ నేతలకు సమాధానం చెప్పవల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీలో కొనసాగి, పబ్బం గడుపుకునేవారు అనేకమంది ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామ సభల పేరున కాలయాపన చేయకుండా ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, అర్హులైన పేదలందరికి తక్షణమే అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రజల కోసం, ప్రజాస్వామ్య పద్దతిలో తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రాసేనారెడ్డి, మాజీ ఎంపిపి తడక రాణి, మాజీ జెడ్పిటిసి పుల్లా నవీన్ సింగిల్‌విండో చైర్మన్ పేరాల సైంపత్ రావు, రాజుకుమార్, దుర్గేష్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ సబ్‌జైలును సందర్శించిన వరంగల్ రేంజ్ డిఐజి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



హుజురాబాద్ పట్టణంలోని సబ్‌జైలును శుక్రవారం వరంగల్ రేంజ్ డిఐజి యం సంపత్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా జైలులో తాత్కాలిక శిక్ష అనుభవిస్తున్న ఖైదిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కేసుల పూర్వపరాలను పరిశీలించారు. జైల్‌లో ఉన్న ఖైదిలకు వారి భోజన వసతులు, పరిసరాల పరిశుభ్రత అడిగి తెలుసుకున్నారు. ప్రతియేట వార్షికంగా నిర్వహించే తనిఖీలలో భాగంగా జైలు రికార్డులను సునిశితంగా తనిఖీ చేసారు. ముద్దాయిలను వారికి పెడుతున్న ఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. జైలు ఆవరణలో మెయిన్ రోడుకు పై నేషన్ పెట్రోల్ పంపు జైలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించిన రికార్డులను సంపత్ పరిశీలించారు. జైలుకు సంబంధించి అధికారులు పాటించవల్సిన పలు అంశాలపై డిఐజి యం సంపత్ అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సబ్ జైలు సూపరిండెంట్ ఎన్ దేవేందర్, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ టి సురేష్, బి రమణకుమారి, జైలు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.



డివిజన్‌లోని అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని 45వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 4 ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హుల జాబితాను ప్రకటిస్తూ 45వ డివిజన్‌లో శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అర్హులైన లబ్దిదారుల జాబితాను ప్రకటిస్తూ వివరాలు వెల్లడించారు. అనంతరం కార్పొరేటర్ కొమ్ము వేణు మాట్లాడుతూ జాబితాలో పేరు రాని వారు ఆందోళన చెందకుండా, మరోసారి దరఖాస్తు చేసుకుంటే అర్హులైనందరికీ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ చంద్రమౌళి, వార్డు ఆఫీసర్ అనూష, నాయకులు గులాబ్ ముస్తాఫా, ఆర్‌పి శ్యాం, సాయిదా, సాధన, సునీత తదితరులున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. శుక్రవారం గంభరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొన్నారు. గ్రామ సభలో ప్రజలు విన్నవించిన పలు సమస్యలపై గ్రామసభ అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆఖరి అర్హుడి వరకు పథకాలు అందుతాయని అన్నారు. గ్రామసభ లో అధికారులు చదివి వినిపించిన జాబితాలో అర్హులకు అన్యాయం జరిగిందని తెలపడం జరిగిందన్నారు. అర్హులు ఎవరు, అనర్హులు ఎవరు తెలువడానికి ప్రభుత్వము గ్రామసభలు నిర్వహిస్తుందని తెలిపారు. అర్హులేవరూ అనర్హులు ఎవరు తెలపకుండా మాట్లాడడం సరికాదన్నారు. గ్రామంలోని ప్రతిపక్ష నాయకులంతా కలిసి అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. గతంలో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనర్హులకు కేటాయించాలని ప్రజలు ఆరోపిస్తున్నారని పంపిణీ జరగని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయకపోవడం అందులో అనర్హులు ఉండడం అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రామంలోని ప్రతిపక్ష నాయకులంతా కలిసి అధికారులు ప్రకటించిన జాబితాలో తప్పులు ఉంటే తొలగింపజేసి అర్హులైన వారిని జాబితాలో చేర్పించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. గ్రామ పౌరుడిగా ప్రభుత్వ ప్రతినిధిగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు. జాబితాలో లేని వారంతా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఇచ్చిన దరఖాస్తులపై అధికారులు విచారించి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారుల కోరినట్లు పేర్కొన్నారు.

# వెల్గొండ ప్రభుత్వ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహణ

బుగ్గారం ప్రభాతవార్త 24 జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థి పిట్టల వెంకటేష్ తండ్రి పిట్టల నర్సయ్య గారి జ్ఞాపకార్థం.. తన చదువుకున్న స్కూల్ కోసం తనకు తొంచినంతలో ఒక చిన్న ప్రయత్నంగా ప్రతి సంవత్సరం (2025 ౖ 2050) వరకు జనవరి నెలలో పాలిసెట్ తరహాలో టాలెంట్ టెస్ట్ నిర్వహించాలని . ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం నాడు నగదు బహుమతి, మెమోటోస్ అందించనున్నట్లు నిర్వాహకులుఎస్ఎస్‌సి బ్యాచ్ 2009 చెందిన పూర్వ విద్యార్థి పిట్టల వెంకటేష్ తెలిపారు. ఈ 23 జనవరి పాలిసెట్ తరహాలో టాలెంట్ పరీక్షలు నిర్వహించారు మొదటి బహుమతి 1500 రెండవ బహుమతి 1000 మూడో బహుమతి 500 పరీక్షకు బహుమతులు ఇంక ముందు ముందు పెంచే ప్రయత్నం గా ఉంటుందన్నారు గ్రామానికి చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పల్లెల్లో మెరికల్లాంటి విద్యార్థులను వెలికితీయడానికి ఇటువంటి పోటీలు ఎంతోగానో సహాయపడతాయని పాఠశాల హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు మరియు యువత పిట్టల వెంకటేష్ గారి అభినందించారు.

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

– మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా వేములవాడ ప్రాంతం అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో వేములవాడ పట్టణంతోపాటు నియోజక వర్గ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలను ఈ నెల 26 నుంచి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తాను 1995 నుంచి ఇప్పటి వరకు ఏ స్థానంలో కూర్చున్న ప్రజా సమస్యలపై ప్రశ్నించడం మానలేదని అన్నారు. ఏ స్థానంలో ఉన్న ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే వాడనని గుర్తు చేశారు. ఆ కాలంలోనే జడ్పిటిసిగా రూ.60 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జీవితంలో గుర్తిండిపోయే ఘట్టమని అన్నారు. నాకున్న 4 ఏళ్ల కాలంలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఇప్పటికే 5 ఏళ్ల కాలంలో రూ.110 కోట్లతో పట్టణాభివృద్ధి చేయడం శుభ పరిణామమని అన్నారు. విజయవంతంగా 5 ఏళ్ల మున్సిపల్ పాలన పూర్తి చేసుకున్న పాలక వర్గ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. 5 సంవత్సరాలుగా మీకు వచ్చి అవకాశాన్ని ఉపయోగించి ప్రజలకు మీరు చేసిన సేవలు మరొకరికి స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. అభివృద్ధిపై దృష్టి పెడితేనే నాయకులకు దీర్ఘకాలిక గుర్తింపు ఉంటుందని, కేవలం ఎన్నికలప్పుడే రాజకీయం చేస్తే బాగుంటుందని తెలిపారు. నాయకులకు స్ఫూర్తిగా ఉండాలే తప్పితే అధికారాలే పరమావధిగా భావించవద్దని అన్నారు. ప్రజా జీవితంలో ఉన్న వారు తప్పనిసరిగా నిత్యం ప్రజా క్షేత్రం ఉంటేనే గుర్తింపు ఉంటుందని తెలిపారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించండి

## దాతలు ముందుకు రావాలి మంత్రి పొన్నం ప్రభాకర్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

శ్రీలక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ప్రత్యేక పూజలు చేశారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వచ్చేనెల 3 నుంచి పదో తేదీ వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ



బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గతేడాది మాదిరి దాతలు కూడా ముందుకొచ్చి స్వామివారి సేవకు విరాళాలు అందించాలని కోరారు. గతేడాది దాతలు విరాళాలతోనే వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూట్లను మళ్లించి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందు నభక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను లోకల్ కేబుల్ టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు విరాళాలను ఆమె ప్రకటించారు. సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుచిత్ర, ఈవో సుధాకర్, పలువురు దాతలు, పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుదాం..

## మంత్రి పొన్నం ప్రభాకర్

*కరీంనగర్,ప్రభాతవార్త:*

రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో నెంబర్ వన్ ఉండేందుకు అందరూ సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.శుక్రవారం కరీంనగర్ లో కేంద్రమంత్రి తో కలిసి పొన్నం పర్యటించారు.. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఉత్సాహంగా తాను పని చేస్తున్నానని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఎన్నోసార్లు మంత్రులను కలిశానని వెల్లడించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా ఎంపికైనప్పటికీ గతంలో నిధులు మంజూరు కాలేదన్నారు. 2019 తర్వాత బండి సంజయ్ సహకారంతో 400 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా స్మార్ట్ సిటీ కోసం 396 కోట్ల నిధులను విడుదల చేసిందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కరీంనగర్ నగరం నుంచి డంప్ యార్డు తరలించాలని, కరీంనగర్ ని వేధిస్తున్న డంప్ యార్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. తెలుగు నేర్చుకోని కరీంనగర్, తెలంగాణ పైనా ప్రేమ చూపాలని, తెలంగాణ అభివృద్ధి కి సహకరించాలని కేంద్ర మంత్రి కట్టర్ ను, మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.



# ఢిల్లీలో వెలిచాల రాజేందర్ రావు ఎన్నికల ప్రచారం

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఢిల్లీలోని నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్



చౌదరి తరఫున రాజేందర్ రావు ప్రచారం చేసినట్లు ఆయన వెల్లడించారు.పలుచోట్ల జరిగిన ప్రచార సభల్లోనూ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు ప్రచార కార్యక్రమాల్లో రాజేందర్ రావు మాట్లాడుతూ విద్యావేత్త, సమస్యలపై అవగాహన ఉన్న నేత, కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరిని నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గం నుంచి ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రోహిత్ చౌదరి ప్రజా నేత అని, ఉన్నత విద్యావంతుడు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపే ఆయనను ప్రజలంతా గెలిపించుకో వాలని కోరారు. రోహిత్ చౌదరి లాంటి నేతలూ రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారన్నారు. మంచి నేతగా, నిజాయితీగా వ్యవహరించే నేతగా పేరు సంపాదించిన రోహిత్ చౌదరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలంతా సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని, విద్య వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రోహిత్ చౌదరిని ప్రజలంతా ఆదరించాలని, అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

# కేంద్రమంత్రి కట్టర్ సభకు తరలివెళ్లిన తిమ్మాపూర్ బిజెపి శ్రేణులు..

*.తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కేంద్ర పట్టణాభివృద్ధిద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం కరీంనగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల




ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం హౌసింగ్ బోర్డ్ లో ఏర్పాటుచేసిన పబ్లిక్ మీటింగ్ కు తిమ్మాపూర్ మండలం బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. తిమ్మాపూర్ లోని జ్యోతిష్మతి కళాశాల నుండి భారీ వాహన ర్యాలీతో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ పబ్లిక్ మీటింగ్ కు తిమ్మాపూర్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఇట్టి వాహన ర్యాలీని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్, తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాలమోహన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి వాహన ర్యాలీలో తిమ్మాపూర్ మండల నాయకులు జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్ ఓ బి సి మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్ బిజెపి మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డిబీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్ బీజేవైఎంమండల ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అన్నాడి రమణారెడ్డి మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాలకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి 15 లక్షల విరాళం

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఫిబ్రవరి 02 నుండి 10 వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నిర్వహణకు తనవంతుగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి



15 లక్షల విరాళాన్ని ప్రకటించారు... బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం కరీంనగర్ ఆలయ ఆవరణంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన విరాళాన్ని ప్రకటించారు

# కరీంనగర్ వార్త

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాయాలను ఎంచుకొని ముందుకెళ్లాలి

## మండల విద్యాధికారి పావని

*చిగురు మామిడి,ప్రభాత వా*

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకెళ్లాలని మండల విద్యాధికారి వి. పావని అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రోజున జరిగిన జాతీయ బాలిక దినోత్సవం



పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలిక విద్యను ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. అలాగే బాలికలు సమాజంలో ఎలాంటి అసమానతలకు అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందజేసిన "షూస్" ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి సుజాత, సీఆర్టీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ...

*మానకొండూర్ ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గట్టుదుద్దనపల్లి గ్రామంలో జన్నవరం నరసయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 42 వేల రూపాయల చెక్కును శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు కనకం కుమార్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రుణపడి ఉంటారని, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీకి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజా సమస్యల పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజల కష్టాలను తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కనక రాజేశం, బీరం మల్లేశం, కోటేశ్వరరావు, కండే కుమారస్వామి , నరేందర్ పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్పీ పుల్ల శోభన్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

ఎస్పీ పుల్ల శోభన్ కుమార్ తన పుట్టినరోజు వేడుకలను శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని బస్ స్టాండ్ కూడలి వద్ద పుల్ల కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.



వేడుకల తరువాత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పుల్ల శోభన్ కుమార్ పోలీసు విభాగంలో విశిష్టమైన వృత్తిని కలిగి ఉన్నాడని, అనేక ప్రభుత్వ సేవా కార్యక్రమాలు, అవార్డులు, రివార్డులను సంపాదించాడు. శుక్రవారం ఎస్పీ స్థాయికి పదోన్నతి పొందడం పుల్ల కుటుంబానికి ఎంతో గర్వకారణం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుల్లా ఫ్యామిలీ మెంబర్స్ పుల్ల కొమరయ్య, పుల్ల శోభన్ బాబు, పుల్ల రామస్వామి, పుల్ల ఐలయ్య, పుల్ల పున్నం చందర్, పుల్ల రాజు, పుల్ల వినోద్ కుమార్, పుల్ల రమేష్, పుల్ల నవీన్, పుల్ల శాంతి కుమార్, పుల్ల శ్రీకాంత్, రాజకీయ నాయకులు, మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు, గుంపుల అశోక్, మాట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ రాష్ట్ర 4 వ మహా సభలను విజయవంతం చేయండి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర




నాలుగో మహాసభల పోస్టర్ ను విడుదల విడుదల చేశారు. బోయినిపల్లి మండలం నుంచి అన్ని రంగాల కార్మికులు సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర మహాసభలను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఎం మండల శాఖ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, గ్రామస్తులు అనుముల రవి, కడుదుల రవి, ఆవుల మల్లయ్య, ఆవుల రాములు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్స్ డే సందర్భంగా మండల స్థాయి వ్యాస రచన ఉపన్యాస పోటీలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని ఎంఆర్సి భవనంలో శుక్రవారం ఓటర్స్ డే సందర్భంగా మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో డెమోక్రసీ అండ్ ఓటర్స్ పార్టిసిపేషన్ (ప్రజాస్వామ్యం ఓటరు భాగస్వామ్యం) అను అంశంపై వ్యాసరచన




పోటీలలో మాచనపల్లి యుపిఎస్ పాఠశాల విద్యార్థి అప్పని సృజన్ వర్మ ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ వావిలాల పాఠశాల విద్యార్థి జస్వంత్ ద్వితీయ స్థానం, అలాగే ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానం ప్రభాశృతి, కేజీబీవీ జమ్మికుంట ద్వితీయ స్థానం ప్రజ్వల్, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ జమ్మికుంట విద్యార్థికి రావడం జరిగింది. ప్రథమ స్థానం వచ్చిన ఇద్దరు విద్యార్థులు 25వ తేదీ వోటర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు తీసుకుంటారని జమ్మికుంట మండల విద్యాధికారి వేముగంటి హేమలత తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ఎంఈఓ హేమలత మచనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిడ్డి వనమాల, పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గ సభ్యులను ఆత్మీయంగా సన్మానించిన చల్మెడ

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

వేములవాడ మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పదవి కాలం ఈ నెల 26న ముగింపు కావాడంతో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు వేములవాడ పురపాలక సభ్యులందరిని శాలువాతో సన్మానించి సత్కరించారు.






# నేడే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణాస్వీకారోత్సవం

### -- ముఖ్య అతిధిగా వొడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

దక్షిణ భారతదేశంలోనే రెండవ వ్యవసాయ మోడల్ మార్కెట్ గా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక




వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నూతన పాలకవర్గం కొలువుతీరనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు మాసాల క్రితమే ఈ మార్కెట్ పాలకవర్గాన్ని ప్రకటించినప్పటికి కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. కాలయాపన జరుగుతుండడడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిధిగా పాల్గొననున్నారు. మార్కెట్ అధ్యక్షుడిగా పుల్లూరు స్వప్న, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గా ఎర్రం సతీష్ రెడ్డి తో పాటు మరో 10 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా, డివిజన్, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర ఉన్నత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కానున్నారు. జమ్మికుంట మార్కెట్ కమిటి ప్రమాణస్వీకారోత్సవంతో జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్ మార్కెట్ కమిటి పాలకవర్గాలు వొడితల ప్రణవ్ మార్క్తో అధికార పగ్గాలు చేపట్టాయి.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు, జమ్మికుంట పట్టణ పరిధిలోని 86 మంది కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో భీమేష్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**-- జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం...**

జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం ఈ నెల 26 తో ముగుస్తుండడంతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పాలకవర్గ సభ్యులు, మున్సిపాలిటీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలో టిబి వ్యాధిపై అవగహన సదస్సు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం టీబి అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకారంతో వావిలాల పిహెచ్సి పరిధిలోని ఆబాది జమ్మికుంట ఏఏఎం సెంటర్ డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో శుక్రవారం కేశవపూర్ కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలో టీబి వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని, లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదని, వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని పాఠశాలలోని బాలికలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ కార్యక్రమాల ద్వారా కరీంనగర్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని ప్రాజెక్ట్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా రాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, ఏఎన్ఎం సరళ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశా కార్యకర్త స్వప్న, టిబి అలెర్ట్ ఇండియా కమ్యూనిటీ కో ఆర్డినేటర్ తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని శాఖల సమన్వయంతో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణకు భద్రత ఏర్పాట్లపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

ఈ నెల 28వ తేదీన ఎన్టీపీసీ జ్యోతినగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎన్టీపీసీ 2400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంత వాతావరణంలో అన్ని శాఖల సమన్వయంతో జరగాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సంబంధించి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి చేతన, ఎన్టీపీసీ, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులతో శుక్రవారం రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్ కమిషనరేట్‌లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పటిష్టమైన భద్రత బందోబస్తు ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు, ఎన్ని గ్రామాలు, ఎంత మంది ప్రజలు హాజరవుతారు, సమావేశంలో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్ గురించి, పాస్‌ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాట్లు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫీషియల్స్ వచ్చే దారిలో బందోబస్తు, పబ్లిక్ వచ్చే దారిలో క్యూఆర్‌టి ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్, పబ్లిక్ గ్యాలరీలో పోలీస్ సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్, పార్కింగ్ స్థలాల గురించి, పబ్లిక్ భోజనాలకి సంబంధించి ఏర్పాటు స్థలం, ఎప్పటి నుంచి ఇప్పటి వరకు మీటింగ్ కార్యక్రమం, సమావేశంలో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యలపై చర్చించారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసిపి



నర్సింహులు, ఎన్‌టిపిసి సిజిఎం చందన్ కుమార్ సుమంత, హెచ్.ఓ. హెచ్ఆర్ బికె సిక్దర్, ఎజిఎం బినోయ్ జోషి, డిజిఎంలు ప్రవీణ్, కెవి రావు, ఆర్డీఓ బి.గంగయ్య, సిఐఎస్ఎఫ్ డిసి డి.వి.కె శాస్త్రి, రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, తహశీల్దార్లు వాసంతి, జ్యోతి, తూము రవీందర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, టిజిపిసిబి ఇఇ బిక్షపతి, ఎఇఇ వీరేశం, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, ఇతర అధికారులున్నారు.

# మాజీ ఎమ్మెల్యే బిరుదు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విజ్జన్న

-బిరుదు రాజమల్లు లేని లోటు తీర్చలేనిది
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయ సమీపంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆవిష్కరించారు. బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందిన రాజమల్లు చిరస్మరణీయులుగా ప్రజల్లో నిలిపేందుకు ఎమ్మెల్యే విజయరమణ రావు తన సొంత ఖర్చులతో వేలాది అభిమానుల మధ్య ఏర్పాటు చేశారు. అంతకుముందు పట్టణంలోని మార్కండేయ కాలనీ సమీపంలో రాజమల్లు స్మృతి వనం వద్ద ఆయన కుటుంబ సభ్యులతో నియోజకవర్గ నేతలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులు ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో నాయకులతో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు చందుపట్ల రాంరెడ్డి, కోరుకంటి చందర్ గార్లతో, కాంగ్రెస్ నాయకులతో బిరుదు కుటుంబ సభ్యులతో కలిసి బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లుకు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. రాజమల్లు రాజకీయంగా ఎన్నో ఒడిదొడుగులకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని ఎమ్మెల్యే విజ్జన్న గుర్తు చేశారు. తన గెలుపులోను రాజమల్లు కీలక పాత్ర పోషించారని, కానీ కొద్దిరోజులకే ఆయన అకాల మరణం పొందడం తనను ఎంతో బాధించిందన్నారు. తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావు కు బిరుదు రాజమల్లు సతీమణి సుశీల , తనయుడు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కృష్ణ సమత , అనిల్ ,శ్రీనివాస్ లు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కోఆర్డినేటర్ ప్రకాష్ రావు, సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, బొజ్జ శ్రీనివాస్, కదర్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు ,పూర్వ స్నేహితులు, బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ బిరుదుకు బిజెపి ఘనంగా నివాళులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



బిసి నాయకులు, మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా బిరుదు కాంస్య విగ్రహం వద్ద బిజెపి జిల్లా నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిరుదు రాజమల్లు మన మధ్య లేకపోవడం నియోజకవర్గానికి తీరని లోటని, బిరుదు చేసిన సేవలను మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పలువురు బీజేపీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌ఓగా ఎంపిక పట్ల హర్షం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు అనంతుల రాజును గోదావరిఖని వాసవి క్లబ్ పిఆర్‌ఓగా ఎంపిక అయ్యారు. గోదావరిఖని వాసవి క్లబ్ పిఆర్‌ఓగా అనంతుల రాజును ఎంపిక చేయడం పట్ల యైటింక్లయిన్‌కాలనీ ఆర్యవైశ్య మహాసభ పట్టణ సంఘ సభ్యులు చంద్రప్రకాష్, గజవాడ అశోక్, సంకిస సతీష్ కుమార్, పల్లెపాటి సత్యనారాయణ, తాటిపల్లి దేవయ్య, చిట్టిమల్ల రాజేందర్, చిట్టిమల్ల జయరాజు, కోలేటి సంపత్, రావర్ల సత్యనారాయణ, గంప శ్రీనివాస్, కె.సత్తయ్య, సంపత్, నాగరాజు, నవీన్, గుండ అశోక్, కైలాస సాంబమూర్తి, తాటిపల్లి శ్రీను, సందీప్‌లు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలి

ఓదెల,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కొరకు 01.01.2025 వరకు కొత్త గా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం ,ఆధార్ కార్డు , బ్యాంక్ సేవింగ్స్ ఖాతా జిరాక్స్ కాపీలు లతో నింపిన దరఖాస్తు ఫారం ను సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. మండలం లో మొత్తం 880 కొత్తగా పట్టా పాసు పుస్తకాలు జారీ అయిన జాబితా వచ్చింది అని తెలిపారు. గత సీజన్ లో రైతు భరోసా పథకం లబ్ది పొందిన రైతు సోదరులు ఏమైనా మార్పులు చేసుకోవాలనుకుంటే వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలన్నారు

# పెద్దపల్లి వార్త



## సెర్మోనియల్ పరేడ్ ప్రాక్టీస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఈ నెల 26న నిర్వహించే ప్రధాన వేడుకలలో ఏరియా సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే సెర్మోనియల్ పరేడ్ ప్రాక్టీస్‌ను శుక్రవారం నిర్వహించారు. ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఈ సందర్భంగా పరేడ్ ప్రాక్టీస్‌ను పరిశీలించారు. రిపబ్లిక్ డే రోజున సెక్యూరిటీ సిబ్బంది ముఖ్య అతిథి ఏరియా జిఎం బి.వెంకటయ్యకి అందించే గౌరవ వందనం, కవాతును పరిశీలించి, సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్ పి.రాజయ్య, జమేదార్లు సంపత్, విజయ్ కుమార్, ఎస్అండ్‌పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తుంది

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెళ్ల లక్ష్మి నరసయ్య

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ నాయకుల తో కలిసి మీడియా సమావేశంలో లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ నిన్న జరిగిన గ్రామ సభలు కాంగ్రెస్ ప్రభుత్వం మరొకసారి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పథకాలను పెట్టి,రేషన్ కార్డు విషయంలో,ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల పేరిట మోసపూరితంగా ప్రజలను మోసం చేయడానికి మరొకసారి సిద్ధమవుతోందని అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి, పథకాల పేరుతో గ్రామసభలు నిర్వహించి, అధికారులను తప్పుదోవ తప్పుడు మాటలతో కాలక్షేపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ మండలాధ్యక్షులు కొండపల్లి కృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ సత్యసాగర్,మార్కెట్ డైరెక్టర్ తోగరు శ్రీనివాస్,మద్దెల నరేష్, కల్లేపల్లి స్వామి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో చనిపోయిన, మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయినటువంటి 7గురు మాజీ ఉద్యోగుల వారసులకు యాజమాన్యం నుంచి జారీ అయిన కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిఎం కార్యాలయంలో జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిలో ఒక మహిళ ఉన్నారు. వారికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగిందని జిఎం తెలిపారు. వారసత్వంగా తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు, అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని జిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ అన్నారు.

# ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం మాది

......చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మల్యాల, ప్రభాతవార్త** ప్రజల ఆకాంక్షను నెరవేర్చి, వారికి అందుబాటులో సేవలందించడం, ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు, శుక్రవారం మల్యాల మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు, ప్రజలకు సేవ చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అంతేకాకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తమ ధ్యేయం అన్నారు, ఈ సందర్భంగా రామన్నపేటలో సీసీ రోడ్డు నిర్మాణం, గొల్లపల్లిలో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం, తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఆధునికంగా నిర్మించిన గోదాం లాకర్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు, అనంతరం 29 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు, కార్యక్రమంలో తహహల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, నాయకులు ఆనంద రెడ్డి, ముత్యాల



రామలింగారెడ్డి, దారం ఆదిరెడ్డి, ముత్యపుశంకర్ గౌడ్, నేరెళ్లసతీష్ రెడ్డి,శనిగరపు తిరుపతి, అల్లూరి రాజేశ్వర రెడ్డి,మేక లక్ష్మణ్, దిండు ప్రవీణ్, గంగాధర్,, బాబు, నక్క అనిల్ , మిఠ్రీ శీను,ప్రశాంత్, నాగులపేటసంజీవ్, హరినాథ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## కేంద్రమంత్రి లాల్ కట్టర్ కు అంజన్న చిత్రపటం అందజేత

మల్యాల, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ లో భాగంగా శుక్రవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన కేంద్ర అర్బన్ డెవలప్మెంట్ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ కు మల్యాల మండలం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాలను అందజేశారు, కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మల్లేశం తో నాయకులు కెల్లేటి రమేష్, వెంకటస్వామి యాదవ్, నీలం రవి, పిల్లి రాజశేఖర్, చక్రం గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్‌పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్శియల్ పాఠశాలల, హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈపనులకు సంబంధించి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## 33వ డివిజన్‌లో రెండు బోరింగ్‌లు ఏర్పాటు చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.** వేసవిని దృష్టిలో పెట్టుకొని రామగుండం నగర పాలక సంస్థ 33వ డివిజన్‌లో రెండు బోరింగ్‌లను ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ కోరారు. స్థానిక పరశురాం నగర్‌లో బోరింగ్ నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో సంబంధిత శాఖ వారికి తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి సిబ్బంది వచ్చి బోరింగ్‌కు మరమ్మత్తులు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసలే రానున్నది వేసవి కాలమని, నీటి కొరత ఎక్కువగా ఉంటుందని, గోదావరిలో నీరు లేక ఎడారిగా మారిందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రానున్న వేసవి కాలంలో నీటి కొరత చాలా తీవ్రంగా ఉంటుందని, ముందు జాగ్రత్తగా 33వ డివిజన్‌లో రెండు బోరింగ్‌లు కార్పొరేషన్ లేదా సింగరేణి యాజమాన్యం ద్వారా ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని దినేష్ కోరారు.

## దిక్కుతోచని స్థితిలో బొగ్గు గనుల రిటైర్డు కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశ ప్రగతిలో పరిశ్రమలకు బొగ్గును అందిస్తూ 30 నుంచి 40 సంవత్సరాలు అహర్నిషలు చెమట, రక్తాన్ని దార పోసి పని చేసి బొగ్గు గనుల రిటైర్డు అయిన ఉద్యోగుల పట్ల ఎంతో ఉదాసీనతతో వ్యవహరిస్తు న్నారని, దీని ఫలితంగా దిక్కుతోచని స్థితిలో రిటైర్డు కార్మికులు, వారి కుటుంబాలు న్నాయని, అనారోగ్యంతో, చాలీచాలని పెన్షన్‌తో పూటగడవటం కష్టతరంగా మారుతుందని, పెన్షన్ పెంచమని ప్రార్థిస్తుంటే నిధులు సరిపోవటం లేదని చెప్పడం పుండు మీద కారం చల్లినట్లు ఉంటుందని సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు అన్నారు. పెన్షన్ స్కీం మొదలైనప్పటి నుంచి లక్షల మంది కార్మికులు జీతాలు నుంచి పెన్షన్ పండ్ నిధులు ఏర్పడుతూనే ఉన్నాయని, ఈ పెన్షన్ నిధులు సరిపోవడం లేదని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గత రెండు సంవ్తసరాలుగా కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ధర్మకర్తల మండలి సమావేశంలో చర్చిస్తూ పెన్షన్ కొనసాగించేందుకు నిధులు ఆయా బొగ్గు కంపెనీల బాధ్యతగా సమకూర్చాలని తెలుపు తున్నారని, కానీ ఇంత వరకు ఒక నిర్ణయం జరగడం లేదని ఫలితంగా రిటైర్డు ఉద్యోగులకు ఎండమావి వలే నిరాశే ఎదురవుతుందని అన్నారు. వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో పెన్షన్ పెంచేందుకు ఒక నిర్ణయం తీసుకోవాలని అచేతన స్థితిలో ఉన్న తాము వేడుకుంటున్నామని, తాము కూడా ఓటు హక్కు ఉన్న భారతీయులమేనని తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## ఓసిపి 5లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి



**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్ డిమాండ్ చేశారు. ఓసిపి 5లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గని మెనేజర్ అనిల్ గబాలేకు యూనియన్ ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం ఆధ్వర్యంలో శుక్రవారం వారు వినతి పత్రాన్ని సమర్పించారు. పిసి పటేల్ కంపెనీతో బొగ్గును సింగరేణి ఫీడర్‌లో పోయించాలని, షావల్, డోజర్, గ్రేడ్, డ్రిగ్ అన్ని సర్వీసు అయిపోయిన వాటితో తూతూ మంత్రంగా రిపేర్ చేయిస్తూ వాడటంపై, సూపర్ వైజర్ మ్యాన్ పవర్ సరిగ్గా లేకపోవడం, ఓవర్ మెన్, టెక్నిషియన్, ఫోర్మెన్ సరిపడా లేకపోవడం, ఇపి ఆపరేటర్‌లకు సరిపడా రూమ్స్ లేక ఇబ్బందులకు గురి చేయటం, మహిళా ఉద్యోగులకు సరైన రూమ్స్ సదుపాయం లేకపోవడం, క్యాంటీన్‌లో వసతులు సరిగ్గా లేక పోవడంపై ఈ వినతి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం కృష్ణ, బేబీ శ్రీనివాస్, జనగామ శ్రీనివాస్, ఆంజనేయులు, పి.సమ్మయ్య, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, మంద రమేష్, డి.వెంకట నర్సయ్య, దాసరి నర్సయ్య, నాగరాజు, సుధాకర్ రెడ్డి, కృష్ణ, ఎల్.రవీందర్ రెడ్డి, ఆర్.తిరుపతి, పి.అశోక్, పి.సంపత్, ఎల్.మల్లారెడ్డి, నాగుల శంకర్, కుమార్, సిరిపురం నర్సయ్య, దూలం లక్ష్మినారాయణ, తాళ్ల కుమార్, కనకయ్య, మెండే మల్లేశం, నాగరాజు, అక్కపాక మల్లేష్, ఎండి.అజీజ్, రాజన్న తదితరులున్నారు.

# చొప్పదండి వార్త



## స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి గ్రామ సభలు

....జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు

**మల్యాల, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన గ్రామసభలు పై ప్రజల్లో అయోమయం నెలకొందని, స్పష్టత లేకుండా నిర్వహించడం కేవలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి మాత్రమే నని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు విమర్శించారు, ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు తదితరుల ఎంపిక కోసం గ్రామ సభలు పెడుతూ , అర్హులైన వారికి జాబితాలో చోటు కల్పించకుండా మళ్లీ దరఖాస్తులు తీసుకోవడం , దరఖాస్తులు స్వీకరణ నిరంతర ప్రక్రియ అంటూ పేర్కొనడం అయోమయానికి గురి చేస్తుందని ఆయన అన్నారు, గత నవంబర్ నెలలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించు 14 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ దరఖాస్తులు మాత్రమే తీసుకుంటున్నామని పేర్కొనడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు, ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు ప్రభుత్వం చెబుతున్న మాటలపై ప్రజలు నిరాశ చెందుతున్నారని, ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారులను ప్రకటించాలని, దరఖాస్తు పెట్టుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాలను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు,

## అంగన్వాడి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం గొల్లపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించ తలపెట్టిన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు, అదేవిధంగా గ్రామంలో మంజూరైన సిసి రోడ్ల పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులకు ప్రభుత్వం అందజేస్తున్న దుస్తులను ఆయన పంపిణీ చేశారు, కార్యక్రమంలో తహసిల్దార్ మునిందర్, ఎంపీడీవో స్వాతి, ఎంపీఓ ప్రవీణ్, ప్రత్యేక అధికారి ఇబ్రహీం, గొల్లపల్లి పంచాయతీ కార్యదర్శి వై, బాబు, కారోబార్ గడ్డం మల్లేశం, నాయకులు ఆదిరెడ్డి, ఆనంద్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, వలి మమ్మ ద్ , మోత్కుల కొమురయ్య, కొత్తకొండ శ్రీనివాస్, గడ్డం వేణు, తదితరులు పాల్గొన్నారు

## తక్కళ్ళ పల్లెలో అంగన్వాడి చిన్నారులకు ఆటల పోటీలు

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలోని తక్కలపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా అంగన్వాడి చిన్నారులకు పలు ఆటల పోటీలను నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్ర టీచర్ కటకం రజిత ఆధ్వర్యంలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు,



# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక కోసం వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని వెల్లడించారు. ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా గ్రామ సభలలో దరఖాస్తు చేసి పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. గ్రామ,వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు.. నాలుగు గోడల మధ్య దరఖాస్తులు పరిశీలించకుండా ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు..అర్హులను ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగదాని తెలిపారు .. గతంలో ఆనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇందిరమ్మ ప్రభుత్వన్నీ మీరు ఆశీర్వాదలు అందజేశారనీ అన్నారు.. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో ఫాజిల్ నగర్, చందుర్తి ప్రాజెక్టుల నిర్మాణం 2009 మునుపే మన ప్రాంతంలో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాం అన్నారు.. గత పది సంవత్సరాలుగా పడవు పడ్డా ప్రాజెక్టులను మీ బిడ్డా పూర్తి చేస్తున్నాడనీ తెలిపారు.. గెలిచిన సంవత్సరం లోనే మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను ప్రారంభం చేసుకున్నాం ఆ ప్రాజెక్ట్ పూర్తి అయితే మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి సాగు, త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.. ఆనాడు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలని అనేక పథకాలను అమలు చేయడం జరిగిందనీ తెలిపారు.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు చేయడం జరుగుతుందన్నారు..పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కొందరు వాటిని చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని గత పది సంవత్సరాల లో కనీసం ఒక పేదవాడికైనా రేషన్ కార్డు ఇచ్చిన పాపన పోలేదన్నారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో 1 లక్ష 79 వేల కోట్లు పెట్టుబడులను తీసుకువచ్చారని దాని ద్వారా 40,000 పై చిలుకు ఉద్యోగాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**-వేములవాడ రూరల మండలం నూకలమర్రి,**
**హన్మజిపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తన చేరికలు**
**-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, హన్మజిపేట గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు,మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు సుమారు 200 మంది బిజెపి బిఆర్ఎస్ నాయకులు రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామ శాఖల సమన్వయంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి బిఆర్ఎస్ పార్టీలలో సుదీర్ఘ కాలం పనిచేస్తున్న సరైన గుర్తింపు దక్కలేదని అన్నారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకొని నేడు రాష్ట్రానికి తిరిగి వచ్చారని వారు లక్ష డెబ్బై తొమ్మిది వేల కోట్ల పెట్టుబడులతో సుమారు 49 వేల పై చిలుకు ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.. ప్రజలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలు మార్చి వారు సుదీర్ఘకాలం పనిచేసిన పార్టీలను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. కొత్త పాత అనే తేడా లేకుండా కలిసికట్టుగా రానున్న ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, కరుణాకర్, రంగు వెంకటేష్, రోమాల ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు... ప్రజా వ్యతిరేక పాలన

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు**

**- బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రాష్ట్రంలో కాంగ్రెస్ కొనసాగిస్తున్నదని ప్రజా పాలన కాదు... ప్రజా వ్యతిరేక పాలన అని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా చల్మెడ హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరితే ప్రజలను, ప్రతిపక్షాలను రేవంత్ సర్కారు పూర్తిగా అణిచివేత ధోరణితో అవలంబిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను సర్వేల పేరుతో మాయ మాటలు చెబుతూ మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలు దీన్ని గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య, రామోహన్ రావు, సీనియర్



నాయకులు రాఘవ రెడ్డి, మాజీ ఎంపిపి చంద్రయ్య, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గోపు పర్శ రాములు, టిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు చీటి సంధ్యారాణి, నేరెళ్ల జ్యోతి, నాయకులు రాఘవ రెడ్డి, మందాల శ్రీనివాస్, జీవన్ గౌడ్, శివతేజ రావు, మార్కెట్ మాజీ చైర్మన్ ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# వేములవాడ వార్త



## ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంతో సమావేశం

చందుర్తి జనవరి 24 ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం మండల విద్యాధికారి వినయ్ కుమార్ మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం వీలైనంత తొందరలో పాఠశాలలోని విద్యార్థుల ఆపార్ ఐడి పూర్తిచేయాలని సూచించారు. తల్లిదండ్రుల అభిప్రాయాల సేకరణతో ఆఫర్ వివరాల లో గల చిన్న మార్పులను చేసుకోవచ్చని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల ప్రైవేటు పాఠశాల యజమానులు గంగాధర్, కృష్ణ, సద్గుణ చారి, పత్తిపాక నాగరాజు, చెన్నమనేని రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### చిరుత పులి సంచారం పట్ల
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి ఎస్ఐ అంజ చందుర్తి

చందుర్తి, జనవరి 24 ప్రభాతవార్త:



చిరుత పులి సంచారం పట్ల చందుర్తి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ, బి,అంజయ్య తెలిపారు , చందుర్తి మండల సరిహద్దు అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తుందని అటవీశాఖ అధికారులు ధ్రువీకరించిన నేపథ్యంలో రైతులు,గొర్రెల కాపరులు అప్రమ త్తంగా ఉండాలన్నారు,కొడిమ్యాల నుండి చందుర్తి మండల అటవీ సరిహద్దులలో చిరుత పులి సంచరిస్తుందని రాత్రి సమయంలో పొలాల వద్దకు రైతులు వెళ్లకూడదని సూచించారు, అలాగే మధ్యాహ్నం సమయంలో కూడా ఒంటరిగా వెళ్లకూడదని పక్క పక్క పొలాల వారు చేతి కర్రలు సాయంతో పొలాల వద్దకు వెళ్లాలన్నారు, రాత్రి సమయంలో పొలాల వద్ద ఎలాంటి విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయకూడదని తెలిపారు, 24 గంటలు చందుర్తి పోలీస్ స్టేషన్ నుండి డయల్ 100 కి సంబంధించిన పెట్రో కార్, బొలెరో వాహనాలు అందుబాటులో ఉంటాయని ఎలాంటి సమాచారం తెలిసిన డయల్ 100 కు ఫోన్ చేయాలని ఎస్సై అంజయ్య కోరారు, ఇతర వివరాల కోసం 8712656420 సెల్ ఫోన్ లో సంప్రదించాలన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజారజేశ్వర స్వామి క్షేత్రం శుక్రవారం భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# విద్యార్థులకు సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:



విద్యార్థుల యొక్క ఉన్నతమైన ఆలోచనలే మంచి భవిష్యత్తుకు మూలం అని హన్మకొండ సిడబ్ల్యూసి సభ్యులు మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఒరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఉభయ సంస్థలచే, జిల్లా కలెక్టర్, డిఇఒ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఏర్పాటు చేసిన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు విద్యతో పాటు సహవిద్య కార్యక్రమాలతో పాటు, ప్రయోజనకరమైన ప్రతి పనిని ప్రత్యేక శ్రద్ధతో చేయాలని, పేద కుటుంబాల నుండి వచ్చిన వారు అన్ని విధాలుగా ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు. ఎవరి భవిష్యత్తుకు వారే అసలైన నిర్మాతలని, మీ అభివృద్ధికి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం, ప్రోత్సాహాన్ని వినియోగించుకోవాలని అన్నారు. విద్యతో పాటు సాంస్క ృతిక, క్రీడా నైపుణ్యాలను అలవరచుకుంటూ, సామాజిక సేవాదృక్పథం, దేశభక్తి, ఉన్నతమైన వ్యక్తిత్వముతో ఎదగాలని అన్నారు. చిన్నతనం నుండే క్రమ శిక్షణతో, పట్టుదలతో నిరంతరం సవ్యమైన మార్గంలో పయనిస్తూ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవం, సహకారభావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ కుటుంబంతో అనుబంధం పెంచుకుంటూ, విద్యతో పాటు సంస్కారాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని ఆర్టీసీ డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు

మంథని ప్రభాతవార్త:



డ్రైవర్స్ డే పురస్కరించుకుని మంథని డిపోలో శుక్రవారం మొదటి బస్సు మొదలుకొని డిఎం డ్రైవర్స్ కి కరచాలనం చేస్తూ పువ్వులతో డ్రైవర్స్ డే శ్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్స్ దే ను పురస్కరించుకుని సోషల్ వెల్ఫేర్ స్కూలు పిల్లలకు డ్రాయింగ్ మరియు ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు .అంతేకాకుండా రోడ్ సేఫ్టీ మాసాన్ని పురస్కరించుకుని మంథని సోషల్ వెల్ఫేర్ స్కూల్ పిల్లలచే బస్సు డిపో నుండి వ్యవసాయ మార్కెట్ వరకు సేఫ్టీ స్లొగన్స్ ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య్క్రమంలో డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్,పెద్దపెల్లి ఎ ఎం వి ఐ మధు రవాణా శాఖ. అధికారులు, డిపో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, ఎల్ చ్ శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు , సోషల్ వెల్ఫేర్ స్కూలు టీచర్ల తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొని తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి స్థలం కేటాయించాలని వినతి

ఓదెల ప్రభాతవార్త:



తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహా ప్రతిష్టకు ఓదెలలో స్థలం కేటాయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత ఉక్కుమనిషి తెలంగాణ విముక్తి కోసం ఆనాడు పోరాటం చేసి రజాకార్లను, జాగిరిదారులను, పెద్దదారులను గడగడ లాటించిన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఓదెల గ్రామంలో స్థలం కేటాయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశామని వారన్నారు. రజక సంఘం అధ్యక్షులు మేడ్చల్కల చంద్రయ్య ఉప అధ్యక్షులు రామడుగు వెంకటేష్ సంఘం సభ్యులు శాతల్ల విష్ణు శాతల్ల కుమార్ శాతల్ల రవి రామడుగు శ్రీనివాస్ శాతల్ల వెంకటేష్ పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం ముప్పిరి తోట ఎమ్మార్పీఎస్ దండోరా కమిటీని శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాసంపల్లి శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా అల్లి లింగయ్య ఉపాధ్యక్షుడిగా జల్లి లచ్చయ్య ప్రధాన కార్యదర్శిగా కనుకుట్ల లచ్చయ్య కోశాధికారిగా అల్లి ఆనంద్ గౌరవ అధ్యక్షులుగా అల్లి గణేష్ కనుకుంట్ల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా జల్లి రాజేందర్ జల్లి అంజయ్య కనుకుట్ల దుర్గ ప్రసాద్ అల్లి కనకయ్య అల్లి రాయమల్లు జల్లి రాయమల్లులను ఎన్నుకొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో 100 ఫలితాలు సాధించాలి

రీజినల్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి

ప్రభాత వార్త ఎలిగేడు:



పదవ తరగతి పరీక్షల్లో 100 ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల విద్యా రీజినల్ డైరెక్టర్ సత్య నారాయణరెడ్డి అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం దూళికట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు పదవ తరగతి విద్యార్థుల బోధన విధానం పరీక్షలకు ఎలా సిద్ధం కావాలనే దానిపై విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు విద్యార్థులందరికీ లైబ్రరీ పీరియడ్ రాయడం చదవడం పై ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక తరగతులతో పదవ తరగతి పరీక్షల్లో 100 ఉత్తీర్ణులు అయ్యేలా సన్నద్ధం చేయాలన్నారు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు విద్యార్థులు ఏపీ ఏపీ ఆర్ ఐ డి లను 100 క్రియేట్ చేయాలన్నారు ఎస్ ఎల్ ఎన్ నిర్వహణ మిడ్లైన్ టెస్ట్ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బిజిలి సదయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిట్టపల్లి యుగంధర్ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి చంద్రశేఖర్ బాబు శ్రీధర్ సంపత్ రెడ్డి శ్రీకాంత్ రవీందర్రావు శ్రీనివాస్ జ్యోతి శ్రీదేవి సాధన ప్రేమ లీలలు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాల్లో భాగంగా శుక్రవారం జగిత్యాల బస్ డిపోలో డ్రైవర్స్ దినోత్స వం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తదుపరి ర్యాలీగా కొత్త బస్టాండ్ వల్లభాయ్ చౌరస్తా ప్రాంతంలో ప్రజలకు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పి రఘు చందన్ డిటిఓ శ్రీనివాస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి రాజు ఎంవి ఐ రామారావు, అబిలాస్ డిపో మేనేజర్ సునీత ఆర్టీసీ సిబ్బంది మరియు ఆర్టిఏ సిబ్బంది సంక్షేమ పాఠశాల విద్యార్థినిలు తెలంగాణ సాంస్క ృతిక సారథి కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మంథని వార్త



## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలకు పాల్పడ్డ గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడ్డ గ్రామ కార్యదర్శి జైపాల్ కారోబార్ చందా రాజయ్యలపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఎస్సీ మాల కులస్తులు ఆర్డీవో,మంథని ఎంపీడీవో కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పథకాల కోసం సర్వే చేస్తున్నప్పుడు అనర్హులకు లబ్ధి చేకూరే లాగా ఫోటోలు తీశారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో లేని వాళ్లకు సొంత బిల్డింగ్లు ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగులకు మృతి చెందిన వారికి వేరే రాష్ట్రంలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. రేషన్ కార్డులు ఎంపిక విషయంలో సైతం ఇదేవిధంగా అక్రమాలకు తెరలేపారని వివరించారు. వెంటనే సూర్య పల్లి గ్రామంలో రి సర్వే చేపించి అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలాగా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హులకు లబ్ధి చేకూరేలాగా వ్యవహరించిన గ్రామ కార్యదర్శి కారోబార్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ల వెంకన్న ,జంజర్ల రాజు ,జంజర్ల గట్టయ్య ,ఆర్ల లింగయ్య ,జంజర్ల మల్లేష్ ,జంజర్ల వెంకన్న ,జంఝుర్ల చిన్న మల్లయ్య ,ఆర్ల కార్తీక్, సతీష్ ,జంజర్ల శంకర్ లతోపాటు పలువురు ఉన్నారు.

## జయంతి తప్ప వర్ధంతి లేని మహానుభావుడు సుభాష్ చంద్రబోస్

మంథని ప్రభాతవార్త:



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నాచారం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అసోసియేషన్ శుక్రవారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పాల్గొని నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లా డుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగానికి, క్రమశిక్షణకు ప్రతిరూపమన్నారు. దేశ స్వాతంత్రం కోసం తన ఆనందాన్ని, వైభవాన్ని త్యాగం చేసి, స్వాతంత్ర్య సాధనకు అత్యంత కష్టతరమైన మార్గాన్ని అనుసరించాడనీ తెలిపారు. జయంతి తప్ప వర్ధంతి లేని మహానుభావుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వలుగురు పాల్గొన్నారు

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

రామగిరి ప్రభాతవార్త:

1 జనవరి 2025 వరకు పట్టాదారు పాసుబుక్కు పొందిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. మండలంలో కొత్తగా 538 కొత్త పాస్ బుక్లు వచ్చాయని ,దానికి సంబంధించిన రైతులు పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ తో పాటు దరఖాస్తు ఫారాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో రైతు భరోసా వస్తున్నా రైతులు మరలా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# అధికారుల తీరుపై ప్రజల్లో ఆవేదన

## జాబితాల్లో అనర్హులు ఉన్నారంటూ గ్రామ సభల్లో నిలదీస్తున్న ప్రజలు

ఎండపల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది. అర్హులైన వారికి రేషన్ కార్డులు, రాలేదని అధికారులను నిలదీస్తున్నారు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారీ పేట, లో గ్రామసభలో ఆరు గ్యారెంటీలపై,అధికారులను నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల అధికారులు ప్రదర్శిస్తున్న కొంత మంది అనర్హుల జాబితా పై ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు, మండలంలోని పలు చోట్ల రసాభాసగా మారాయి. ఆయా పథకాల్లో అర్హత ఉన్నా లబ్దిదారుల జాబితాలో తమ పేర్లను చేర్చలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రధానంగా వ్యవసాయేతర కూలీలకు యేటా 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల ఎంపిక విషయంలో అనర్హులు ఉన్నారంటూ , ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులను నిలదీస్తున్న ప్రజలు,ఉపాధి హామీ పథకం పనుల్లో 202425 సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు పాల్గొన్న వారి పేర్లను మాత్రమే లబ్దిదారుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని ఇతరా కూలీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు, కొందరికే ఆత్మీయ భరోసా లబ్ధిని పొందడానికి, ఇంకొందరిని అనర్హులుగా ఎలా పేర్కొంటారంటూ , కూలీలు అధికారులను నిలదీశారు. అలాగే.ఇప్పటి కైన అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి , నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా ,అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రసభసాగా మారిన గొల్లపల్లి గ్రామసభ

## ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల విషయంలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల వాగ్వాదంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభ రసాభసగా సాగింది గ్రామ సభలో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ నాయకుల వాగ్వాదం తో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయబోయే నాలుగు పథకాల కోసం అర్హుల జాబితాలను ఎంపిక చేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తుండగా చివరి రోజున గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డుల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 1254 మంది దరఖాస్తులు చేసుకోగా కేవలం 500 మందికి అర్హులంటూ జాబితాలో ప్రకటించారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో చాల మంది అర్హుల పేర్లు జాబితాలో రాకపోవడంతో గందరగోళం నెలకొన్నది.నూతన రేషన్ కార్డులు 120 మంజురయ్యాయి ,రేషన్ కార్డుల సవరణకు 194 రేషన్ కార్డుల లో కుటుంబ సభ్యులను ఆడ్ చేశారు.ఇండ్ల కేటాయింపులో అనర్హుల పేర్లు లిస్టులో రావడంతో గ్రామస్తులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులను నిలదీశారు. పథకాలు కేవలం కొంతమందికి మాత్రమే అందజేసి చాలామంది అసలైన అర్హులను పక్కన పెట్టారని గ్రామస్తులు,బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని, గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని నిలదీశారు. కాంగ్రెస్ బిఆర్ యస్ పార్టీ నాయకులు ఒకరినొకరు మీరేం చేశారంటూ దూషించుకోవటంతో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.నూతన రేషన్ కార్డుల ఎంపికలోను అర్హులకు కాకుండా అనర్హులను ఎంపిక చేశారన్నారు.దీంతో ప్రత్యేక అధికారి కిషోర్ పథకాలకు ఎంపిక కాని వారు తిరిగి మళ్లీ దరఖాస్తులు గ్రామ పంచాయతీ లో అందించాలని వాటిని పరిశీలించి అర్హులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని కంటతడిమండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొత్త భూమయ్య విజయ వయసు మీద పడటం భూమి కొనుగోలు చేసే శక్తి కూడా లేదు వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పేరు రాకపోయేసరికి గ్రామ సభలోనే కంటనీరు పెట్టుకుంది వయసు పై బడటంతో ఉండడానికి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని భూమి కొనుగోలు చేయడానికి డబ్బులు కూడా లేవని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ స్థలం కేటాయించి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని అధికారులను కోరారు.గ్రామ సభలో ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గొల్లపల్లి ,వెలగటూర్ ఎస్ఐలు చిర్ర సతీష్ ఉమాసాగర్ లు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ ప్రత్యేక అధికారి కిషోర్, ఆర్ ఐ అనూష,ఏవో కరుణ,ఏఈవో కాసారపు అశ్విని,అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బంజేరుపల్లి తండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బానోత్ సంతోష్ నాయక్ మరియు నున్సావత్ రాజశేఖర్ నిరుపేద కుటుంబాలకు బంజేరుపల్లి తండా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. బానోత్ సంతోష్ నాయక్ కుటుంబానికి రూపాయలు 20 వెయిలు, నున్సావల్ రాజు శేఖర్ కుటుంబానికి రూపాయలు 10 వెయిల సుకన్య సమృద్ధి యోజన పథకం బాండు అందించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, ఉపాధ్యక్షుడు రాజనాయక్, రతన్ నాయక్ఖి కోశాధికారి శ్రీనివాస్, రాజు నాయక్, రమేష్ నాయక్, స్వామి నాయక్, శంకర్ నాయక్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి సంఘ సభ్యులు సమక్షంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ భారత రత్న అవార్డు గ్రహీత రెండు పర్యాయాలు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన స్వతంత్ర సమరయోధులు బిసి రిజర్వేషన్ ప్రదాత అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడ్డారని అన్నారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ యువ జన రాష్ట్ర కార్యదర్శి ఎనగందుల అశోక్, శ్రీనివాస్, రాజు ,మల్లయ్య నాగరాజ్, సాత్విక్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ సంక్షేమ పథకాలతో ముందడుగు

బుగ్గారం ప్రభాతవార్త జనవరి 24:



జనవరి జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో పంచాయతీ ఆవరణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమం పథకాలు అమలు కోసం 1.రైతు భరోసా. 2 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.3 రేషన్ కార్డులు,4 ఇందిరమ్మ ఇండ్లు అమలు కోసం గ్రామ సభా నిర్వహించారు. ఇందులో రేషన్ కార్డుల లబ్దిదారులు, ఆత్మీయ భరోసా లబ్దిదారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల వివరాలు చదివి వినిపించారు కార్యక్రమంలో డి ప్రకాష్ గ్రామ ప్రతేక అధికారి, జి సునీత స్పెషల్ ఆఫీసర్ , మాజిద్ ఎంఆర్ఓ , ఎస్సై శ్రీధర్ రెడ్డి ,అక్షిత అగ్రికల్చర్ ఆఫీసర్ , లీ అక్బర్ పంచాయతీ ,కార్యదర్శి ఎండి నవీద్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారి ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరణ

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని హరిజన వాడలో గల అంగన్వాడి పాఠశాలకు హైదరాబాదులో నివాసముంటున్న ధర్మపురికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకుడు దామెర రాం సుధాకర్ రావు రూ. 25 వేల విలువగల స్మార్ట్ టీవీ ని బహుకరించారు. అంగన్వాడి టీచర్ మాధవి లత తమ పాఠశాల పిల్లల కోసం ఏదైనా సాయం అందించాలని రాం సుధాకర్ రావును కోరగా అందుకు ఆయన స్పందించి స్మార్ట్ టీవీ ని కొనుగోలు చేసి పంపించారు. శుక్రవారం సిడిపిఓ వాణిశ్రీ చేతుల మీదుగా పాఠశాలకు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శైలజ, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గొల్లపెల్లి గణేష్, బుగ్గారపు హరీష్, ఎస్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలిక దినోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :



జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అండ్ దేర్ కెరియర్ అనే అంశం పైన ప్రిన్సిపల్ సుంకర రవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఆడపిల్లలు చదివించుకుందాం ఆడపిల్లను రక్షించుకుందాం అనే సూక్తిని ప్రతి ఒక్కరికి చేర్చాలని అన్నారు. సమాజంలో ఆడపిల్లలు ,వారి ప్రవర్తన, అమ్మ నాన్నల ప్రేమ ,చదువు, కెరియర్ విశాల గూర్చి లీడ్ ఇండియా ట్రైనర్లు తాడురి శ్రీనివాస్ ,జక్కుల తిరుపతిలు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు

## పోటీ పరీక్షల బేసిక్ ఫౌండేషన్ కోర్సు

### దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పోటీ పరీక్షల బేసిక్ ఫౌండేషన్ కోర్సు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడగింపు జరిగిందని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జిల్లాలో అర్హులైన మైనారిటీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) నుంచి గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలెక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుతోపాటు విద్యార్హత సర్టిఫికేట్ జత పరచాలని, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేసులకు,దాడులకు కౌశిక్ రెడ్డి భయపడడు

- నాపై కోడిగుడ్లు, టమాటాల దాడి అవాస్తవం
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి గుడిలో దేవుళ్లపై ప్రమాణం చేసింది మీరే కదా అలాంటప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే నా మీద కేసులు పెట్టడం, దాడులు చేయడం చేస్తున్నారని, దాడులకు, కేసులకు కౌశిక్ రెడ్డి భయపడడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కమలాపూర్ లో నాపై కోడుగుడ్లు, టమాటాలతో దాడి చేశారని ప్రచారం జరుగుతుందని, ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న నాపై ప్రజలు ఎందుకు కోడిగుడ్లు, టమాటలు దాడి చేస్తారని, అది అవాస్తవమని ఆయన ఖండించారు. తినడానికి ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు టమాటాలు, కోడిగుడ్లు అందించి ఆదుకోవాలని, అలా వేస్ట్ చేయకూడదని ఆయన చమత్కరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 106 గ్రామాలు ఉన్నాయని ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మాత్రమే కేటాయించిందని, హుజురాబాద్ నియోజకవర్గంలో 106 గ్రామాలకు గాను ఒక్కొక్క గ్రామానికి 30 పైచిలుకు ఇండ్లు వస్తాయని, అధికారులు గ్రామ సభలలో వందలాది పేర్లు అర్హుల జాబితా అని చదివి మభ్య పెడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, పొనగంటి శ్రీలత, పొనగంటి విజయ లక్ష్మి మల్లయ్య, కల్వల దీప్తి కిషన్ రెడ్డి, నాయకులు ఆకినపల్లి శిరీష ప్రవీణ్, మొలుగు దిలీప్, పొనగంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



బాలికలు భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితిని నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలను రక్షించాలని, వారిని చదివించాలని, బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్ లో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డుపై కలెక్టర్ సంతకం చేశారు. ఆడ పిల్లలను రక్షిద్దాం... ఆడ పిల్లలను చదివిద్దాం... సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వేణు గోపాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిసిడిఓ జి.కవిత, పెద్దపల్లి సిడిపిఓ కె.కవిత, సంపద కుమారి, అంగన్వాడి సూపర్ వైజర్లు ప్రేమలత, పుష్పలత, డిసిపిఓ పి.కమలాకర్, పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ కె.అనిల్, సఖీ కో ఆర్డినేటర్ డి.స్వప్న, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ బి.ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్.సంధ్య, అకౌంటెంట్ నమత, ఐసిపిఎస్, సఖీ బృందాలు తదితరులున్నారు.

# 5 ఏళ్లలో 110 కోట్లతో వేములవాడలో అభివృద్ధి

- మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు
- మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర సమావేశం
- మరో రెండు రోజుల్లో ముగియనున్న పాలక వర్గం గడువు

వేములవాడ, ప్రభాతవార్త.



5 ఏళ్లలో 110 కోట్ల రూపాయలతో వేములవాడ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. ఈ నెల 26వ తేదీతో వేములవాడ మున్సిపల్ పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మరో రెండురోజుల్లో మున్సిపల్ పాలక వర్గం గడువు ముగియనుండగా, చైర్ పర్సన్ను, పాలక వర్గ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో వేములవాడ పట్టణంలో గతంలో కంటే తమ పాలక వర్గం ఎంతగానో అభివృద్ధి చేసిందని, విలీన గ్రామాల్లో ప్రతి వార్డులలో దాదాపు 80శాతం వరకు సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని అన్నారు. శానిటేషన్ పరంగా ఎన్నో ఏళ్ల నుంచి చెత్తా చెదారంతో పేరుకు పోయిన పంట కాలువ డ్రైనేజీని కూడా క్లీన్ చేయించడం జరిగిందని అన్నారు. తమ పాలక వర్గం ఏర్పడి తర్వాత పిల్లలకు, పెద్దలకు ఆహ్లాదకరంగా ఉండేందుకు పార్కులను నిర్మించడం జరిగిందని, పట్టణంలో వెజిటేబుల్ మార్కెట్, జంక్షన్ డెవలప్మెంట్, వైకుంఠ ధామం, ఇంకా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేపట్టామని వారన్నారు. బిసి మహిళ అయిన తనకు మున్సిపల్ చైర్ పర్సన్గా అవకాశం ఇచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్కు, మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సర కాలంలో పాలక వర్గానికి సహకరించిన పాలక వర్గ సభ్యులకు, కో ఆప్షన్ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, నాయకులకు, పాత్రికేయులకు, పట్టణ ప్రజలకు, వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, వైస్ చైర్మన్ బింగి మహేష్, పాలక వర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎఇ నరసింహా స్వామి, టిపిఓ అన్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులున్నారు.

## మిషన్ భగీరథ ఎఇగా కొలువుకొట్టిన ఇంద్రకరణ్ రెడ్డి

కోనరావుపేట, ప్రభాతవార్త.

టీఎస్పీఎస్ ఫలితాల్లో మిషన్ భగీరథ ఎఇగా కొలువు కొట్టాడు కోనరావుపేట మండలానికి చెందిన ఓ యువకుడు. మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి ఇంద్రకరణ్ రెడ్డి టీఎస్పీఎస్ ఫలితాల్లో మిషన్ భగీరథ ఎఇగా ఉద్యోగం సాధించాడు. కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగానికి ఎంపికైన ఇంద్రకరణ్ రెడ్డిని మండల ప్రజలు, గ్రామస్తులు అభినందించారు. తమ కుమారుడు ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు సుధాకర్ రెడ్డి జయ సంతోషం వ్యక్తం చేశారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కేటీఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులను మాజీ మున్సిపల్ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు కేటాయించిన రెండు కోట్ల నిధులను సిరిసిల్ల అభివృద్ధికి పలు వార్డులలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ భూమి పూజ నిర్వహించారు. పెద్దూరు లోని ఎల్లమ్మ ఆలయంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రగుడు మల్లికార్జున స్వామి ఆలయంలో కేటీఆర్ దర్శనం చేసుకున్నారు. అనంతరం తెలంగాణ భవనంలో నిర్వహించిన వేములవాడ సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ లావణ్య, పలు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, ఆరోగ్యశ్రీ పెంపు, 200 ఉచిత విద్యుత్ సంక్షేమాలను అందజేసిందని అన్నారు. ఈనెల 26 నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డు విడుదల చేయలేదని అన్నారు. రైతులకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాముల ప్రభుత్వంగా మిగిలిందన్నారు. సంక్షేమ పథకాలలో కమిషన్ లేనిది లబ్ధిదారులకు చేరలేవన్నారు. గొర్రెల పంపిణీలో, ట్రాక్టర్ల కంపెనీలో, చేపల పంపిణీలో కమిషన్లు లేకుండా నాయకులు పనిచేయలేదు అన్నారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతులకు చేసిన వారందరూ ప్రభుత్వానికి వాపాసు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, జిల్లా మహిళా అధ్యక్షురాలు కామణి వనిత, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ షాక్ ఇచ్చిన మున్సిపల్ అధికారులు

- ఆగిన కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవం
- కమ్యూనిటీ భవనానికి తాళం వేసిన మున్సిపల్ అధికారులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ అధికారులు కేటీఆర్ కు షాక్ ఇచ్చారు. పట్టణంలోని సుభాష్ నగర్ లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని శుక్రవారం మరికొద్ది సేపట్లో కేటీఆర్ ప్రారంభించే ముందే మున్సిపల్ అధికారులు కమ్యూనిటీ భవనానికి తాళం వేశారు. పాలకవర్గం పదవీకాలం ఈ నెల 26తో ముగుస్తుండటంతో స్థానిక కౌన్సిలర్ తన హయాంలో ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. మున్సిపల్ అధికారులు కమ్యూనిటీ హాల్ కు తాళాలు వేయడం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు కమ్యూనిటీ భవనాన్ని నాణ్యతా లోపంతో నిర్మించారని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు అందడంతో ప్రారంభోత్సవాన్ని ఆపినట్లు కూడా పలువురు చర్చించుకుంటున్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

-పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేశాం..

-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలో పార్టీలు ఏవైనా గత సంవత్సర కాలంగా ప్రజల కోసం పనిచేసి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా గౌరవాన్ని పెంచారని ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ను అన్నారు. మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం ఈ నెల 26తో ముగుస్తున్న సందర్భంగా.. శుక్రవారం టౌన్ హల్ ప్రాంగణంలో జరిగిన పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ..రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి పోతుంటాయి జగిత్యాల అభివృద్ధి శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే జగిత్యాలను స్మార్ట్ సిటీ , అమృత్ సిటీ కింద చేర్చాలని పలువురి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులను వినతి పత్రం అందజేశామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. గత 8 నెలల క్రితం నాకు చైర్పర్సన్ గా అవకాశం కల్పించిన అప్పటినుండి చిత్తశుద్ధితో పని చేశామని, నిధులు కేటాయింపులో ఎలాంటి తారతమ్యం లేకుండా పార్టీలకు అతీతంగా జగిత్యాల పట్టణ అభివృద్ధియే ఎజెండాగా అందరూ పనిచేశారని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కౌన్సిల్ సభ్యులను అభినందించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహాకారంతో.. రాష్ట్రప్రభుత్వం నుంచి అధిక నిధులు తెచ్చుకొని ముందు ముందు త్వరితగతిన జగిత్యాల అభివృద్ధి చేసుకుందాం అని ఆమె పిలుపునిచ్చారు. పట్టణాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో.. అభివృద్ధి చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్లో కౌన్సిల్ సభ్యులు పని చేసిన తీరు ఎంతో సహృద్భావ వాతావరణంలో సాగిందని, ఇది ప్రజల శ్రేయస్సుకు, అభివృద్ధికి కలిసి పనిచేసిన తీరు జగిత్యాల గౌరవాన్ని మరింత పెంచిందన్నారు. జగిత్యాల పట్టణాన్ని మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ చేసుకోవడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ,అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ మధ్యలోనే వెళ్లిపోయిన అధికారులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది అధికారులు గతరెండు నెలలుగా సర్వే చేసి అర్హులను వదిలేసి అనర్హులను జాబితాలో చేర్చారని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు కొందరు ఆందోళన చేయడంతో గ్రామసభ మధ్య లోనే అధికారులు వెళ్లిపోయారు ఇప్పటికైనా ప్రభుత్వ పథకాలు వందశాతం అర్హులకే చెందాలని గ్రామస్థులు కోరుతున్నారు

## సిరిసిల్ల వేములవాడ ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదం

- ఇరువురికి తీవ్ర గాయాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారిలోని తిప్పాపూర్ రాజధాని దాబా వద్ద శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరగగా ఇరువురికి తీవ్ర గాయాలు తగిలాయి వేములవాడ నుండి సిరిసిల్ల రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారింది. వెంటనే 108 అంబులెన్స్ లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని వేములవాడ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్,

మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో 30 లక్షలతో, 48వ వార్డులో 40 లక్షలతో అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. జగిత్యాల టిఆర్ నగర్ లో 70 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వార్డులో త్రాగునీటి కోసం గతంలో రెండు ట్యాంక్ లు నిర్మాణం చేపట్టామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాకారంతో రూ. 38 కోట్లు మంజూరు చేయగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీటి వసతికి కోసం నిదులు, మోలిక సదుపాయాల కల్పన పనులు జరుగుతున్నాయి. వెనకబడిన టీఆర్ నగర్ ప్రాంతాన్ని మున్సిపల్ లో కలపడం ద్వారా వేగంగా అభివృద్ధి చేదుతుందన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో 1 కోటి పైగా నిధులు మంజూరు అయ్యాయని జీఓ 58 కింద 116 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశాన్నారు. టిఆర్ నగర్లో 250 మందికి డబల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా తమ ప్రభు త్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పనులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని, మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకు అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, స్థానిక కౌన్సిలర్ లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, ఏఈ శరన్, వార్డు నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు కరీంనగర్ స్మార్ట్ సిటీ, 24 గంటల తాగునీటి పథకం ప్రారంభానికి శుక్రవారం విచ్చేసిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని అర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కలిసి పుష్ప గుచ్చం అందజేసి, జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు కోసం వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అంతకుముందు కరీంనగర్ కి చేరుకున్న ఎమ్మెల్యే తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ మరియు ఎంపీ బండి సంజయ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు . జగిత్యాల ఎమ్మెల్యే కేంద్రమంత్రికి వినతిపత్రంలో ఇచ్చిన అంశాలు..జగిత్యాల పట్టణం జిల్లా ప్రధాన కార్యాలయంగా ఏర్పడిందని, 1.3 లక్షలకు పైగా జనాభా ఉందని, జగిత్యాల జిల్లా కేంద్రం 5 జిల్లాలకు కేంద్రీకృత నగరం, కాబట్టి అనేక జిల్లాల నుండి చాలా మంది ప్రజలు విద్య, వైద్య చికిత్స కోసం ఇక్కడికి వస్తారని, జగిత్యాల పట్టణ ప్రస్తుత డ్రైనేజీ వ్యవస్థ చాలా పాతదనీ, , ఇది రోజువారీ మురుగునీటి సరఫరా తీర్చలేని స్థితిలో ఉందనీ, దీని కారణంగా చెరువులు , నీటి వనరులు కలుషితమవుతున్నాయనీ ,కాబట్టి, ప్రస్తుత అవసరాలను తీర్చడానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ చాలా అవసరం ఉందనీ, అమృత్ సిటీ లేదా స్మార్ట్ సిటీ పథకాల కింద జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మరియు ఎస్టీపీ మురుగునీటి శుద్ధి కర్మాగారాన్ని ఇతర సౌకర్యాలతో పాటు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

## నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జాపై మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం నర్సింగాపూర్ లో గల సర్వే నెంబర్లు 437 251 లలో బూమి సుమారు 100 ఎకరాల పైన అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందారాని, వారి పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేసేందుకు తగు చర్యల చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములు కేవలం స్థానిక నిరుపేద వర్గాల ప్రజలకు మాత్రమే కేటాయించవలసిన విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా అప్పటి రెవెన్యూ అధికారుల అండ దండలతో ధరణి రెవిన్యూ రికార్డ్స్ లలో పేర్లు నమోదు చేసుకొని కబ్జా చేసుకునే ప్రయత్నం చేస్తుండటంతో గ్రామ భవిష్యత్ అవసరాలకు అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయించేందుకు ప్రభుత్వ భూమి అందుబాటులో లేకుండ పోయే ప్రమాదం ఉందని నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆ గ్రామానికి ఏవిధమైన సంబంధాలు లేని ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు భూమిపై ఎటువంటి హక్కులు లేకున్నా కొంతమంది రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ధరణి ద్వారా రెవెన్యూ రికార్డులలో పేర్లు మార్చుకొని పట్టాదారు పాసుపుస్తకాలు సైతం పొందటంతోపాటు రైతుబంధు సైతం పొందుతున్నారని ఆశ్చర్యం వ్యక్తుపరిచారు ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసుకునే ప్రయత్నం చేస్తున్న వ్యక్తుల పట్టాదారు పాసు పుస్తకాలను రద్దు పరచాలని గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకు వస్తూ అక్రమంగా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 437 251లలో పట్టాలు పొందిన వారి వివరాలు అందజేయాలని కోరడంతోపాటు అక్రమంగా పట్టాలు పొందిన వారి పట్టాదారు పాసుపుస్తకాలను రద్దు చేయాలని కోరిన కేవలం సర్వే నంబర్ 437లోని వివరాలు మాత్రమే అందజేసి ప్రభుత్వ భూ ఆక్రమణదారులపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని ఇట్టి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 437 251లలోని సుమారు 100 ఎకరాల పైన భూమికి సంబంధించి అక్రమణదారుల పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ సంక్షేమ పథకాలతో ముందడుగు

బుగ్గారం ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో పంచాయతీ ఆవరణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమం పథకాలు అమలు కోసం 1.రైతు భరోసా. 2 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. 3 రేషన్ కార్డులు, 4 ఇందిరమ్మ ఇండ్లు అమలు కోసం గ్రామ సభా నిర్వహించారు. ఇందులో రేషన్ కార్డుల లబ్దిదారులు, ఆత్మీయ భరోసా లబ్దిదారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల వివరాలు చదివి వినిపించారు కార్యక్రమంలో డి ప్రకాష్ గ్రామ ప్రతేక అధికారి, జి సునీత స్పెషల్ ఆఫీసర్ , మాజిద్ ఎంఆర్ఓ , ఎస్సై శ్రీధర్ రెడ్డి ,అక్షిత అగ్రికల్చర్ ఆఫీసర్ , లీ అక్బర్ పంచాయతీ ,కార్యదర్శి ఎండి నవీద్ అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ అధికారి ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్లు సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చాలి

జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్

వేములవాడ బస్ స్టేషన్ లో డ్రైవర్స్ డే కార్యక్రమం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా డ్రైవర్స్ డే బస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఎం వి ఐ వంశీధర్ ,వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, ట్రాఫిక్ సూపర్వైజర్ సత్యనారాయణ, స్టేషన్ మేనేజర్ కృష్ణ, పి ఆర్ ఓ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ మాట్లాడుతూ బస్సు డ్రైవర్లు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదనీ ,మద్యం సేవించి వాహనం నడపరాదనీ సీట్ బెల్టు పెట్టుకోవాలనీ సూచించారు. ప్రతి డ్రైవర్ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చి తన ఇంటికి కూడా క్షేమంగా వెళ్లాలని కోరారు.



# మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్ దోపిడీ...

**మానకొండూర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..**

**గ్రామంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతాం..**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ..**

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు చెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్ పాలనలో రూ. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని బిఆర్ఎస్ నేతలు వృధా చేశారని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం మానకొండూర్ గ్రామాన్ని శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామంలోని పలు వీధుల్లో సందర్శించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మినీ టాంక్ బండ్ పై చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల అవసరాలను సమీక్షించారు. డ్రైనేజీ సమస్యపై ప్రత్యేక దృష్టి చేపట్టి అభివృద్ధి చేపడుతామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, కరీంనగర్‌వరంగల్ ప్రధాన



రహదారిపై డ్రైనేజీల లేమి కారణంగా వర్షపు నీరు రహదారిపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని , డ్రైనేజీ నిర్మాణం ద్వారా ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్య ను సుడా నిధుల ద్వారా విడతల వారీగా పనులను పూర్తి చేసి, డ్రైనేజీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మానకొండూర్ చెరువు మినీ టాంక్ బండ్ సుందరీకరణ పనులు అసంపూర్తిగా ఉండడమే కాకుండా నాసిరకంగా టిఆర్ఎస్ నేతలు పనులు చేపట్టి, ప్రజాధనం వృథాగా చేపట్టారని ఎమ్మెల్యే ఆరోపించారు. అసంపూర్తి పనులకు పూర్తి బిల్లులు తీసుకున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానకొండూర్ అభివృద్ధి పట్ల చూపిస్తున్న కృషిని ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, చలిగంటి సంపత్, ఇర్ఫాన్, కనుకం అశోక్, కొండ్ర సురేశ్, నాగెల్లి రాజయ్య, గుడాల మహేందర్, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్ల తల్లులకు పౌష్టికాహారం అందించాలి

**అంగన్వాడి సూపర్వైజర్ అరుణ**

శంకరపట్నం, ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో పిల్ల తల్లులకు పౌష్టికాహార్ర గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లతల్లులు శీతల పానీయాలు తాగడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కవిత భాగ్య ఆశాలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు



# ఉచితంగా పెరటి కోళ్ల పంపిణీ..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల కేంద్రంలో శుక్రవారం పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాల కోరుట్ల వారి ఆధ్వర్యంలో భారత వ్యవసాయ పరిశోధనా మండలి వారి సౌజన్యంతో షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక కింద పెరటి కోళ్లను, వాటికి సంబంధించిన దాణా ,నీటి తొట్లను పంపిణీ ఉచితంగా పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల దేశవాళీ కోళ్ల జాతులను నాలుగు నుంచి ఐదు వారాల వయసుగల గ్రామ ప్రియ కోళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం చేపట్టామని, సుమారుగా 2000 కోళ్లను పంపిణీ చేసినట్లు కార్యక్రమం ఇన్చార్జి, కన్వీనర్ డాక్టర్ డి. రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెరటికోళ్లను వ్యవసాయ అనుబంధ రంగంగా మలుచుకున్నట్లయితే ఎటువంటి పెట్టుబడి లేకుండా రైతులు పోషకాలతో కూడినటువంటి గుడ్లు మరి మాంసమును పొందడమే కాకుండా అదనపు ఆదాయాన్ని అర్జించవచ్చునని రైతులకు సూచించారు. ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ సకాలంలో టీకాలు మరియు పోషకాలతో కూడిన దాణ అందించడం ద్వారా కోళ్ల రోగాల బారిన పడకుండా అధిక మొత్తంలో గుడ్లు మరియు మాంసమును పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 220 మంది లబ్ధిదారులకు ఉచితంగా కోడి పిల్లలు మరియు దాణా నీటితొట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా వినోద్ కుమార్, మండల పశు వైద్యాధికారి డా సుష్మిత ,డా అరవింద్ రెడ్డి , పశు వైద్య కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ విశాల్ కుమార్ ,మండల్ స్టాఫ్ బలరాం ,విజయలక్ష్మి ,సంధ్య ,కనకయ్య ,పోచయ్య ,అనిత ,వెంకటయ్య ,రాజయ్య ,కొమురమ్మ ,నాగేశ్వర్ పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, రోడ్డు సేఫ్టీ పై పోలీస్ అవగాహనఎస్సై బండి రాజేష్

చిగురుమామిడి, ప్రభాత వార్త

శుక్రవారం రోజున సాయంత్రం సమయం లో చిగురుమామిడి బస్టాండ్



ఆవరణం లో సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైనట్లయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించవలసిందిగా, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయని చెక్కులు పంపిణీ

శంకరపట్నం, ప్రభాతవార్త

శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం లబ్ధిదారులకు 11 లక్షల 81,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గోపుగాని బసవయ్య గౌడ్, ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల నాయకులు మొలంగూరి సదానందం, మొహమ్మద్ షారుఖ్, ఎండి ఇస్మా ముద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువకులు నైపుణ్యత తో కూడిన క్రీడాకారులుగా ఎదగాలి

**క్రీడా సామగ్రి వితవరణలో రాజ్ కుమార్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల పరిధిలోని ఇందిర నగర్ గ్రామ టీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ అంబేద్కర్ యూత్ సభ్యులకు క్రీడా



సామగ్రిని ఉచితంగా అందించారు. ఈ సంధర్భంగా అంబేద్కర్ యూత్ అధ్యక్షులు , సందెల నరేష్, మాట్లాడుతూ ఇంద్రనగర్ గ్రామ యువతకు అంబేద్కర్ సంఘా సభ్యులకు క్రీడా సామగ్రి నీ అందించిన. అంబాల రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపినట్లు మీడియా ద్వార వారుతెలిపారు ప్రతి ఒక్కరూ యూత్ నీ ప్రోచ్చహించి ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారన్నారు ఈ కార్యక్రమములో అధ్యక్షులు సందేల నరేష్ తో పాటు ధాత రాజు కుమార్ రేషన్ డీలర్ కదారి రాజారాం మాజి సర్పంచ్ రమా ప్రసాద్ శ్రీకాంత్ మాజీ, వార్డ్ సభ్యులు, కదారి, సందీప్, కదారి, దాస్ గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ని కలిసిన బిఆర్ ఎస్ నాయకులు....

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ప్రవీణ్




కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ నాయకులు ఈర.కమలాకర్ ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై భీమదేవరపల్లి హన్మకొండ తదితర ప్రాంతాలలో పని చేసి ప్రజలమన్ననలను పొదారని ఎస్సై మంచి సౌమ్యుడు అని ఆయన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ కు రావడం ఆనందదాయకం అని ఈ సంధర్భంగా కమలాకర్ అన్నారు.కమలాకర్ తో పాటు టీ అర్ ఎస్ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నడికూడ, జనవరి24,ప్రభాతవార్త :

నడికూడ మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యుడు కడివెండి సుదర్శన్ చారి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా..



విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపి వారి తరుపున బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, నడికూడా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి , ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సలహాదారులు బండోజు రమేష్ చారి, క్రిష్టాది సాంబయ్య చారి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.